www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
03.01.2024
సంపుటి:2 సంచిక:74

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## రాష్ట్రానికి నిధుల కేటాయింపు
# పెరిగేలా చూడండి

- కేంద్రం పెండింగ్ ఫండ్స్ రిలీజ్‌కు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు టెక్నికల్ హెల్ప్ కావాలి
- నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- నీతి ఆయోగ్ ప్రతినిధులతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ
- పాలకమండలి సమావేశాలకు రావాలని సీఎంకు 'ఆయోగ్' ఆహ్వానం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ రకాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికి ఇచ్చే నిధులు, వనరులపై కేంద్రం ప్రోగ్రెసివ్‌గా వ్యవహరించాలని, కీలకమైన నీతి ఆయోగ్ కూడా సహకార ధోరణిని ప్రదర్శించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటాను పెంచాలని, కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదలకు సహకరించాలని నీతి ఆయోగ్ ప్రతినిధులను కోరారు. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ బేరి, సభ్యులు విజయ కుమార్, డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్, డైరెక్టర్ అభినేష్ డాష్, ముత్తు కుమార్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో సచివాలయంలో మంగళవారం భేటీ అయిన సందర్భంగా

..మిగతా 2 లో



## అంతర్జాతీయ ప్రమాణాలతో..
# మూసీ నది పరీవాహక అభివృద్ధి

- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- మున్సిపల్, హెచ్ఎండీఏ ఆఫీసర్లతో రివ్యూ
- మూడేండ్లలో.. 55 కిలోమీటర్ల పరిధిలో తీర్చిదిద్దాలి
- టూరిజం సర్క్యూట్ డిజైన్ చేయాలని సూచన

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మూసీ నది సుందరీకరణ పనులను అంతర్జాతీయ ప్రమాణాలతో కేవలం మూడేళ్లలో పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులకు లక్ష్యంగా పెట్టారు. ఈ మేరకు ఆయన మంగళవారం నానక్‌రాంగూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ ఆఫీసులో మూసీ సుందరీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా తొలుత హైదరాబాద్ నగరం పరిధిలోని 55 కిలోమీటర్ల మేర ఉన్న మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి

..మిగతా 2 లో



## సింగరేణి సీఎండీ
# శ్రీధర్ బదిలీ

- పదవీకాలం పొడిగించని ప్రభుత్వం
- జీఏడీలో రిపోర్ట్‌చేయాలని ఆదేశం
- ఇన్‌చార్జి సీఎండీగా ఫైనాన్స్ డైరెక్టర్ బలరామ్
- సీఎంను కలిసిన కొత్త సీఎండీ బలరాం
- బొగ్గు కొరత లేకుండా చూడాలని సీఎం ఆదేశం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ పదవీకాలం ముగియడంతో ఆయనను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన స్థానంలో సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్‌గా ఉన్న ఎన్. బల్ రామ్ కు సీఅండ్ఎండీగా అదనపు బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీధర్ కు కేసీఆర్, బీఆర్ఎస్ప్రభుత్వానికి వీరవిధేయుడిగా పేరుంది. కేంద్రం ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా సీఎండీ నియామకం విషయంలో పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉండడంతో శ్రీధర్‌ను గత ప్రభుత్వం అదే సంస్థలో కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయనపై బదిలీ వేటు

..మిగతా 2 లో




## బీజేపీ సపోర్ట్‌తోనే
# 'కాళేశ్వరం' అవినీతి

- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపణ
- కేసీఆర్ కు ఏటీఎం అన్నోళ్లు ఎందుకు విచారణ చేయలే..
- మేడిగడ్డ 5 ఫీట్లు కుంగితే కనీసం వెళ్లి పరిశీలించిన్రా?
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కామెంట్స్ హాస్యాస్పదం
- ఎవరు తప్పుచేసినా ఊరుకోబోమని ఉత్తమ్ హెచ్చరిక
- కిషన్‌రెడ్డి కామెంట్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫైర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బాధ్యతలు చేపట్టి నెలరోజులు కూడా గడవక ముందే.. తమ ప్రభుత్వంపై కొందరు నాయకులు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని తెలంగాణ ఇరిగేషన్, సివిల్‌సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి విషయంలో సీబీఐ విచారణ డిమాండ్ చేసే క్రమంలో కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్‌కిషన్‌రెడ్డి చేసిన పొలిటికల్ కామెంట్స్‌కు మంత్రి ఉత్తమ్ మంగళవారం ప్రెస్ మీట్ పెట్టి మరీ కౌంటర్ ఇచ్చారు. 'కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా, సత్యదూరంగా ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రంలో ఉన్న బీజేపీ మద్దతు ఇచ్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రూల్స్ మార్చారు. స్వాతంత్రం తరువాత సాగునీటి ప్రాజెక్టులకు కార్పొరేషన్ నిధులు ఇవ్వలేదు. బ్యాంక్ లు, రూరల్ ఎలాక్ట్రిఫిషల్ ద్వారా లోన్స్ కాళేశ్వరం ప్రాజెక్టు కు కేంద్రం ఇప్పించింది. పవర్, ఇరిగేషన్ కార్పొరేషన్‌కు రూల్స్‌మార్చేసి మరీ లోన్ ఇచ్చింది. ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. లక్షా 27 వేల కోట్లు శాంక్షన్‌చేశారు. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకే రూ. 60వేల కోట్ల లోన్ బీజేపీ ఇప్పించింది. "దోచుకుందాం" అని లక్షల

..మిగతా 2 లో



## సిట్టింగులకు..
# సీట్లు పక్కా అన్నదెవరు?
## అవన్నీ బేస్ లెస్ కామెంట్స్

- ఎంపీ ఎన్నికల్లోనూ బీసీలకు ఎక్కువ సీట్లు ఇస్తాం
- క్యాండిడేట్లను ముందుగానే ప్రకటిస్తాం
- ఫిబ్రవరి 28 లేదా మార్చి ఫస్ట్‌వీక్‌లో ఎన్నికల షెడ్యూల్
- రామ మందిరంపై 'ఏచూరి' కామెంట్స్ సరికాదు
- 'కాళేశ్వరం' అవినీతిపై సర్కార్ కేంద్రానికి లేఖ రాస్తే.. 48 గంటల్లోనే విచారణకు నేను రెకమండ్ చేస్తా
- బీజేఎల్పీ నేత ఎంపిక ఎప్పుడైనా ఉండొచ్చు
- మంద కృష్ణ ఎంపీగా పోటీ అంశం చర్చకు రాలేదు
- బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

"పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన నలుగురు సిట్టింగులకు టికెట్లు కన్ఫర్మ్ అని ఎవరు చెప్పారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన అంశంపై ఇప్పటి వరకు ఎలాంటి చర్చ అసలు జరగలేదని ఆయన స్పష్టంచేశారు. మంగళవారం నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియ సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించానని, కానీ పార్టీ వద్దనడంతో ఊరుకున్నట్లుగాచ చెప్పారు. కేవలం బీజేపీని విమర్శించేందుకే ట్విట్టర్ హ్యాండిల్స్ వినియోగిస్తున్నారని విమర్శలు చేశారు. షర్మిల పార్టీ కాంగ్రెస్ లో విలీనంపై తానెలాంటి కామెంట్స్ చేయదలుచుకోలేదన్నారు. ఎల్ కే అద్వానీ అనారోగ్య కారణాల దృష్ట్యా ఆయనకు స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దీనిపై కూడా రాజకీయం చేయడం తగదన్నారు.


**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

రామ మందిరం నిర్మాణాన్ని వ్యతిరేకించిన వారిని కూడా ఆహ్వానం అందిందన్నారు. సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిపై కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ఆయన పేరులో సీత, రాముడు ఉన్నారని, కానీ ఆయన కూడా రామ మందిరంపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. అసలు ఆయనకు వాళ్ల పేరెంట్స్ ఆ పేరు ఎలా పెట్టారో ఏంటోనని కిషన్ రెడ్డి కామెంట్స్ చేశారు. సీపీఐ, సీపీఎం నేతల విమర్శలు కూడా ఈ విషయంలో బీజేపీకి ప్లస్ అవుతున్నాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను అయోధ్యకు ఆహ్వానించారో లేదో తెలియదని, ఆయనను ఆహ్వానిస్తే ఎంఐఎం ఎలా ఫీలవుతుందోనంటూ సెటైర్లు వేశారు.ఈ నెల 7, 8 తేదీల్లో స్టేట్ ఎలక్షన్ టీమ్

..మిగతా 2 లో

# కాంగ్రెస్ పెద్ద సెక్యులర్ పార్టీ

- ప్రతి ఒక్కరికీ భద్రత, భరోసా ఇచ్చే పార్టీ
- 'హస్తం' గూటికి వెళ్లేందుకు అభ్యంతరమేం లేదు
- మేం పోటీలో లేనందుకే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు
- పోటీలో ఉంటే వారి గెలుపు కష్టమయ్యేది..
- ఈ కృతజ్ఞతా భావం ఆ పార్టీకి కూడా ఉంది
- అందుకే పార్టీలో చేరమని ఆహ్వానించారు
- వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల కామెంట్స్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల స్పష్టం చేశారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద సెక్యులర్ పార్టీ అని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరికీ భద్రత, భరోసా ఇచ్చే పార్టీ కూడా కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ ను బలపరచాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహం సందర్భంగా మొదటి పత్రికను వైఎస్సార్ ఘాట్ వద్ద పెట్టేందుకు కుటుంబ సమేతంగా ఇడుపులపాయకు షర్మిల మంగళవారం వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మీడియాతో షర్మిల మాట్లాడారు. వైఎస్సార్ మనవడు రాజారెడ్డి పెళ్లి కాబోతోందని, అందుకే తన తండ్రి సమాధి వద్ద ఆశీస్సులు తీసుకునేందుకు వచ్చినట్లు చెప్పారు. వైఎస్సార్ తో పాటు ప్రజలందరి దీవెనలు కొత్త దంపతులపై ఉండాలని కోరారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ తో కలిసి పని చేయాలని ఇది వరకే నిర్ణయించామని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చానని, అందువల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక

..మిగతా 2 లో



## హైదరాబాద్‌లో అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్

- జనవరి 13 నుంచి15 వరకు..
- సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ సిద్ధమవుతోంది. జనవరి 13, 14, 15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను నిర్వహించేందుకు పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం బేగంపేట్ హరిత

..మిగతా 2 లో



# దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు లేదు

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- జనవరి 6 వరకే గ్రామాల్లో ప్రజాపాలన శిబిరాలు
- అనంతరం మండల ఆఫీసుల్లో అప్లై చేసుకోవాలి
- 'కాళేశ్వరం' అవినీతిలో కేసీఆర్ ను కాపాడుతున్న బీజేపీ
- బీజేపీ, బీఆర్ఎస్‌ది అపవిత్ర కలయిక అన్న 'పొన్నం'
- విచారణకు కిషన్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్

..మిగతా 2 లో

# అంతర్జాతీయ ప్రమాణాలతో.. మూసీ నది పరీవాహక అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

చేయాలని నిర్ధేశించారు. అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించే అరుదైన డిజైనింగ్‌ను ఇందు కోసం ఎంపిక చేయాలని సూచించారు.
ఏమ్యూస్ మెంట్ పార్క్, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్ ఇలా అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం విదేశాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్ట్ ల డిజైన్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మూడు నెలల్లోగా సంబంధిత పనులు ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. ఆకస్మిక వరదలు వచ్చిన తట్టుకునే విధంగా వర్షపు నీటిని మూసీలోకి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మూసీ నది పరీవాహక అభివృద్ధికి భవిష్యత్తులో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఎంతో ముందు చూపుతో ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నెలకొన్న చారిత్రక కట్టడాలు చార్మినార్, తారామతి బరాదరి, ఇతర పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక టూరిజం సర్క్యూట్ డిజైన్ చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రైవేటు పార్ట్ నర్ షిప్ పద్ధతిలో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాలని సూచించినట్లు సమాచారం. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, సీఎం ఓఎస్డీ అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు లేదు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించబోమని, జనవరి 6 వరకే దరఖాస్తు చేసుకోవాలని బీసీ వెల్ఫేర్, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం గ్రేటర్‌లోని మెహిదీపట్నం సర్కిల్ విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 'అభయహస్తం' దరఖాస్తుల స్వీకరణ సెంటర్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల ను తప్పనిసరిగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా ఇప్పటి వరకు కంటోన్మెంట్‌తో పాటు 650 కేంద్రాలను ఏర్పాటు చేసి 9.92 లక్షల దరఖాస్తులు స్వీకరించామని మంత్రి వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జీహెచ్ఎంసీ అధికారులు సమర్థవంతంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పబ్లిక్ ఎక్కువ వచ్చినా ఇప్పుడున్న కౌంటర్ల కంటే అవసరం మేరకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు.

**ప్రజాపాలన దరఖాస్తుల గడువుపై క్లారిటీ..**

ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రజా పాలన దరఖాస్తుల గడువుపై సంచలన ప్రకటన చేశారు. ప్రజాపాలన దరఖాస్తులు సమర్పించేందుకు జనవరి 6 చివరి రోజు అని చెప్పారు. జనవరి 6 వరకే గ్రామాల్లో శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మళ్లీ గడువు పొడిగింపు ఉండదని ప్రభాకర్ స్పష్టం చేశారు. జనవరి 6 తర్వాత మండల కేంద్రాల్లో దరఖాస్తులను సమర్పించవచ్చు అన్నారు.

**కిషన్‌రెడ్డి లేఖ రాస్తే సీబీఐ పై బ్యాన్ ఎత్తేస్తం**

తెలంగాణ ప్రజల విషయంలో కేసీఆర్ కుటుంబం అనేక తప్పులు చేసిందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు సోకులకు కాదు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసమేనన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాస్తే రాష్ట్రంలో సీబీఐపై బ్యాన్ ఎత్తివేస్తామన్నారు. ట్రక్ డ్రైవర్లు దేశ వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రవాణా చట్టాన్ని కొంతకాలం నిలిపివేయాలని కోరారు. ట్రక్ యజమానుల సమ్మె పై కేంద్రం స్పందించి వెంటనే చర్చలు జరపాలన్నారు. ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్‌ట్రాప్ లో పడొద్దంటూ పొన్నం ప్రభాకర్ కోరారు. ఓలా, ఉబర్, ర్యాపిడో, మెట్రో ఇతరత్రా అన్ని వచ్చినప్పుడు లేని సమస్య ఇప్పుడే వచ్చిందా? అయినా వారి సమస్యలను పరిష్కరిస్తామంటూ పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని వ్యతిరేకిస్తున్నారా? అయితే బీఆర్ఎస్ వైఖరి స్పష్టం చేయాలన్నారు. ఆటో డ్రైవర్లతో చర్చలకు తాము సిద్ధమంటూ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రోస్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జోనల్ కమిషనర్ వెంకటేశ్ దొత్రే, స్పెషల్‌ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌ను రక్షించేందుకే బీజేపీ గేమ్స్**

అనంతరం హైదరాబాద్‌లోని మీడియా సెంటర్‌పబ్లిసిటీ సెల్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు.. ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని ఢిల్లీ నుంచి గల్లీ వరకు అంతటా తెలుసన్నారు. కేసీఆర్ స్క్రిప్ట్ ను బీజేపీ నేతలు చదివారంటూ ఫైర్ అయ్యారు. కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని, కేసీఆర్ ను రక్షించేందుకే బీజేపీ సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తోందన్నారు. జ్యుడీషియల్ విచారణకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన న్యాయ శాఖ.. సుప్రీం, లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జిని నియమించాలని కోరారు. బీఆర్ఎస్ తో బీజేపీకి దోస్తీ ఉందన్నారు. గోషామహాల్‌లో ఎంఐఎం అభ్యర్థిని నిలబెట్టలేదు కానీ, జూబ్లీహిల్స్ లో అజహరుద్దీన్‌పై ఎంఐఎం అభ్యర్థిని నిలబెట్టిందంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ఇప్పటికీ బీజేపీ శాసనసభ పక్ష నేతను ఎన్నుకునే పరిస్థితి లేదన్నారు. జ్యుడీషియల్ ఎంక్వైరీకి సిట్టింగ్ జడ్జిని నియమించకుంటే.. తమ లేఖకు విలువ లేకుంటే కేంద్ర మంత్రి పదవికి కిషన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. బీజేపీది, బీఆర్ఎస్‌ది అపవిత్ర కలయిక అని పొన్నం కామెంట్‌చేశారు. వాళ్లు ఎప్పుడు కలుస్తారో, ఎప్పుడు తిట్టుకుంటారో తెలియదు అన్నారు.

# బీజేపీ సపోర్ట్‌తోనే 'కాళేశ్వరం' అవినీతి

మొదటిపేజీ తరువాయి

కోట్లు ఇచ్చారా?..' అని ప్రశ్నించారు. 'మేడిగడ్డ 5 ఫీట్లు కుంగితే కనీసం కిషన్ రెడ్డి పరిశీలన చెయ్యలేదు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ చేసిన కాళేశ్వరం కుంగితే ఎందుకు విజిట్ చెయ్యలేదు?.. మేడిగడ్డ పై కేసీఆర్ స్పందించకపోతే కిషన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు? 80 వేల కోట్ల ప్రాజెక్ట్ ను రూ.1లక్ష 27వేల కోట్లకు పెంచితే కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చింది? సీబీఐ, ఈడీ అంటూ ఇప్పుడు కిషన్ రెడ్డి ఏదేదో మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నాయకులపై తప్పు చేయకున్నా ఈడీ కేసులు వేసిన బీజేపీ.. కేసీఆర్ పై ఎందుకు వెయ్యలేదు?. కాళేశ్వరం కేసీఆర్ ఏటీఎం అనే అమిత్ షా, మోడీ, జేపీ నడ్డా పదే పదే అన్నారు కదా.. మరి ఎందుకు విచారణకు ఆదేశించలేదు?' చెప్పాలన్నారు. 'లిక్కర్ కేసులో కవిత పై ఎందుకు చర్యలు తీసుకోలేదు?. పదేళ్ల పాటు లక్షల కోట్లు బీఆర్ఎస్ వాళ్లు తిన్నారని బీజేపీ ఆరోపించింది. మరి సీబీఐ విచారణ ఎందుకు కోరలేదు. మేడిగడ్డ డ్యామేజ్ పై ఖర్చు అంతా పూర్తిగా సంస్థనే భరిస్తుంది. ఇరిగేషన్ పై త్వరలోనే శ్వేత పత్రం విడుదల చేస్తాం. ..కాళేశ్వరం ప్రాజెక్టు పై మేం ఇచ్చిన మాట ప్రకారం జ్యుడీషియల్ విచారణ ఈ వారంలోనే మొదలు పెట్టాం. పదేండ్ల అవినీతి కోసం బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి పని చేశాయి. బాధ్యతలు తీసుకుని 20 రోజులైనా గడవక ముందే మాపై విమర్శలా?. కేసీఆర్ మాట్లాడకపోవడాన్ని బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదు. ఎవరు తప్పు చేసినా మేం వదిలిపెట్టం' అని మంత్రి ఉత్తమ్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ పెద్ద సెక్యులర్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని దించడంలో వైఎస్సార్ టీపీ చాలా పెద్ద పాత్ర పోషించిందన్నారు. 31 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 10 వేల లోపు మెజారిటీతోనే గెలిచారని తెలిపారు. దీనికి కారణం తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ టీపీ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే కాంగ్రెస్ కు ఇబ్బంది అయి ఉండేదన్నారు. ఈ కృతజ్ఞతా భావం కాంగ్రెస్ కు కూడా ఉందన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ త్యాగానికి విలువ కూడా ఉందన్నారు. తమ త్యాగానికి విలువనిచ్చి కాంగ్రెస్ లో చేరమని కాంగ్రెస్ నుంచి ఆహ్వానం అందిందని, అందులో భాగంగానే బుధవారం ఢిల్లీకి వెళ్తున్నట్లు షర్మిల తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో అందరి ప్రశ్నలకు సమాధానం దొరుకుతుందని షర్మిల పేర్కొన్నారు.

# సిట్టింగులకు.. సీట్లు పక్కా అన్నదెవరు?

మొదటిపేజీ తరువాయి

సమావేశం జరగనుందని, ఈ పార్లమెంట్ ఎన్నికలపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరులోగా ఆయా పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా కార్యాలయాలు ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎన్నికల కోసం ప్రోగ్రామ్ కమిటీ, టూర్స్ కమిటీ, స్క్రీనింగ్ కమిటీ వేయబోతున్నట్లు చెప్పారు. ఇటీవల అమిత్ షా పర్యటనలో బీజేపీ ఎల్పీ ప్రకటన ఉండాల్సి ఉందని, కానీ సమయాభావం వల్ల ప్రకటించలేదన్నారు. త్వరలోనే అబ్జర్వర్లు వస్తారని ప్రకటిస్తారని ఆయన చెప్పారు. జిల్లా అధ్యక్షుల మార్పుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కూడా బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయిస్తామని ఆయన తెలిపారు. మహిళలకు కూడా టికెట్లు కేటాయించనున్నట్లు స్పష్టంచేశారు. ఈసారి ఎంపీ అభ్యర్థులను ముందుగానే ప్రకటించబోతున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. 50 శాతం లోక్ సభ స్థానాలకు అభ్యర్థులు ఆల్రెడీ ఫిక్స్ అయి ఉన్నారన్నారు. ఫిబ్రవరి 28 లేదా మార్చి మొదటివారంలో పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే కాంగ్రెస్ గ్యారెంటీల అమలుకు దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిందని ఆయన ఎద్దేవా చేశారు. పార్టీలో జాయినింగ్స్ ఉంటాయని, కానీ లోక్ సభ సీట్లు ఆశించి చేరేవారు ఎవరూ అందులో లేరని కిషన్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా నిజమైన కార్యకర్త అయితే.. సోషల్ మీడియాలో విమర్శలు చేయబోరని, వచ్చి నేరుగా తమతో మాట్లాడి.. సమస్య పరిష్కరించుకుంటారన్నారు. 2047లో ఏపార్టీ వారు ఎర్రకోటపై జెండా ఎగురవేస్తారన్నది ముఖ్యం కాదని, కానీ అప్పటి వరకు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నది తమ కలగా చెప్పుకొచ్చారు. వచ్చే ఐదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే కఠినమైన నిర్ణయాలు ఉంటాయని ఆయన చెప్పారు. ఫాంహౌజ్ లో కేసీఆర్.. ప్రగతి భవన్ లో కాంగ్రెస్ ఉన్నాయని, ఈ పార్టీల మధ్య ఒకరి జోలికి ఒకరు వెళ్లొద్దనే ఒప్పందం కుదిరిందనే అనుమానం తమకు కలుగుతోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగానలో ఎవరితో పొత్తు ఉండబోదన్నారు. పొత్తుపై ఎలాంటి చర్చ జరగలేదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ బీజేపీ, కాంగ్రెస్ కు మధ్యనే ఉంటుందని, బీఆర్ఎస్ కు ఓటు వేసి కూడా లాభం లేదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ లో ఎంపీ క్యాండిడేట్ ఎవరో కూడా ఇప్పటి వరకు తెలియదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చాక కేసీఆర్ అవినీతిపై విచారణ చేస్తామని చెప్పారని, మరి సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదని ఆయన ప్రశ్నించారు. 10 ఈఫిల్ టవర్లకు అవసరమైన ఉక్కు వినియోగించినా కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. కేసీఆర్ రీ ఇంజినీరింగ్ కాస్త రివర్స్ ఇంజినీరింగ్ గా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. మేడిగడ్డ కుంగిపోయిన వెంటనే తాము జలశక్తి శాఖకు లేఖ రాశామని, వారు ప్రత్యేక బృందాన్ని పంపి నివేదిక సిద్ధం చేశారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు 20 అంశాలపై రిపోర్టు ఇవ్వాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదేశించినా అరకొరగా అయినా 10 ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదని విమర్శలు చేశారు. కేసీఆర్ తన అవినీతి, అసమర్థను కప్పి పుచ్చుకునేందుకు ఎలాంటి సమాచారం అందించలేదని ఆయన పేర్కొన్నారు. కుంగిపోయిన పిల్లర్లను మళ్లీ కడతారా? లేక నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలు తీసుకుంటారా? అనేది తెలియడం లేదని, కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కార్ ఏం చేయబోతోందని కూడా తెలియడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా దీనిపై సీబీఐ దర్యాప్తు చేయవద్దనే చట్టాన్ని బీఆర్ఎస్ తీసుకువచ్చిందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ఆ చట్టాన్ని తీసివేసి దర్యాప్తును కోరుతుందా? లేక బీఆర్ఎస్ ను కాపాడుతుందా? అని ప్రశ్నించారు. అవినీతికి, కాంగ్రెస్ కు విడదీయలేని బంధం ఉందని కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసింది వారిపై ప్రేమతో కాదని, కేసీఆర్ పీడ విరగడ కావాలి, బీఆర్ఎస్ పోవాలని వేశారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటి కాదని నిరూపించుకోవాలని, అందుకోసం సీబీఐ దర్యాప్తు కోరాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ కోరిన 48 గంటల్లోనే విచారణ జరిగేలా తాను రెకమండ్ చేస్తానని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఇకపోతే దక్షిణాది నుంచి ప్రధాని పోటీ అంశం మీడియా ద్వారానే వింటున్నామని, ఈవిషయంపై ప్రధానితో మాట్లాడి పార్టీలో చర్చించి చెబుతామని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర

## జనసేనతో బీజేపీ దోస్త్ కటీఫ్!

**– కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

జనసేనతో బీజేపీ దోస్తీ కటీఫ్ అయినట్లు తెలుస్తోంది. ఈ వాదనకు బలం చేకూరుస్తూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గెలుపే ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికల రాష్ట్ర పార్టీకి పెద్దగా సంబంధం ఉండదని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ల అమలు పై కేంద్ర ప్రభుత్వం అధికారులతో కమిటీ వేసిందని అన్నారు. ఈ నెల 17న సుప్రీం కోర్టులో కేసు ఉందన్నారు. ఆ లోపే ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ వేస్తుందని.. తెలిపారు. మంద కృష్ణమాదిగ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసే అంశం చర్చకు రాలేదన్నారు. ఆయన మాదిగ రిజర్వేషన్ల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు తెలిపారని అన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు గెలిచినా ఎవరికి ప్రయోజనం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ లో లీడర్ ఎవరో తెలియదు? అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి ఓట్లు వేయడానికి జనాలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అయ్యప్ప భక్తులకు కేరళ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. భవిష్యత్ లో అక్కడి ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుందని అనుకుంటుందన్నారు. అయ్యప్ప భక్తులకు కనీస సదుపాయాలు కల్పించలేకపోతుందని అన్నారు. తెలంగాణలో జనసేనతో బీజేపీ పొత్తు ఉండకపోవచ్చని కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నమని, జనసేన ప్రస్తుతం ఎన్డీఏలో భాగస్వామిగా ఉందని అన్నారు.

# చేసిన అప్పులకు పెంచిన సంపదకు సంబంధమే లేదు

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



ఈ నెల 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లో మీ భాగస్వామ్యం కూడా ఉందన్నారు. మీ సలహాలు, సూచనల పాటించాం .గెలిచామని, సఖ్యతగా పనిచేస్తే గెలిచె అవకాశం ఉన్నదని మీరు చెప్పారు, మేం కలిసి గెలిచామన్నారు. ఏమైతే 6 గ్యారెంటీలు ఇచ్చామో ఖచ్చితంగా అమలు చేస్తామని, తెల్లకాగితలను నల్లగా మార్చే జి ఓ లు కాకుండా అమలు చేసే దిశగా అడుగులు వేశామన్నారు. 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేసామని, ప్రధాన ప్రతిపక్షం తీరు ఎలా ఉందో మీరే చూస్తున్నారన్నారు. ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్బాలు పలుకుతూనే అప్పుల కుప్పగా మార్చారని, ఏదో చిన్న చిన్న అప్పులు సహజం అనుకున్నాం.. ఛార్జ్ తీసుకున్నాక తెలిసింది రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అని ఆయన వ్యాఖ్యానించారు. శ్వేత పత్రం విడుదల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రజలకు తెలియ జేశామని, గడచిన 9న్నర ఏళ్లలో 6 లక్షల కోట్ల పైన అప్పులు చేసారన్నారు. చేసిన అప్పులకు పెంచిన సంపదకు సంబంధమే లేదని, అప్పులు చేసి ఓ మంచి ప్యాలెస్ కట్టారన్నారు. సచివాలయం ఎంతో అద్భుతంగా ఉంది___చార్మినార్ లాగా ఉందని, పేదల బాధలు పట్టించుకోకుండా అప్పులు చేసి మరీ భవనాలు కట్టారన్నారు.అంతేకాకుండా.. 'నేను, నా, నాది తప్ప మరేమీ లేదు . ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాదని కొత్తది కట్టారు.. కాళేశ్వరం స్థితి చూస్తే తెలంగాణ ప్రజలు విస్తూ పోయే నిజాలు దాగున్నాయి . మొక్కుబడిగా నిర్మించారు . కాళేశ్వరం కు భవిష్యత్ ఉన్నట్లు కనిపించడం లేదు . పంపు హౌస్ ఎందుకు మునిగింది___అంత దిగువున ఎలా కట్టారని ప్రశ్నిస్తే సమాధానం లేదు . ప్రజల సంపదను ఇలా వృధా చేశారు . ఇన్ని చేసి కూడా అసెంబ్లీ లో పొట్ల గిత్తల్లా గొడవకు దిగారు . కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రం చికేలోకి వెళ్లేలా ప్లాన్ చేశారు . అయినా సీఎం రేవంత్ రెడ్డి అధికారులను కూర్చోబెట్టి ఒక్క నిమిషమ్ కూడా కరెంట్ పోకుండా చర్యలు తీసుకున్నారు . ఇదే ఆర్థిక శాఖను,ఇరిగేషన్ శాఖను వెలగబెట్టిన హరీష్ అవాకులు చెవాకులు పేలారు___ కేసీఆర్ పాలన ముందు మెరుపులు వెనక డొల్లతనం . పేదవాడి గుమ్మాన్ని ప్రతి పథకం ముద్దాడాలి .అదే మా లక్ష్యం. గిరిజన,ఆదివాసీ,చెంచు గూడేలకు పథకాలు వెళ్ళాలి . నూటికి నూరు శాతం 6 పథకాలు అమలు చేస్తాం___. మీడియా మిత్రుల సమస్యలు పరిష్కరిస్తాం . రాష్ట్రం లో ఉన్న ప్రతి జర్నలిస్ట్ కు న్యాయం చేస్తాం . పాలకులం కాదు సేవకులం . ఆర్థిక ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం అయినా ముందుకె ళతాము..' అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# సింగరేణి సీఎండీ శ్రీధర్ బదిలీ

మొదటిపేజీ తరువాయి

తప్పలేదు. శ్రీధర్ సింగరేణి సీఎండీగా 2015 జనవరి 1వ తేదీ నుంచి పదవిలో ఉన్నారు. అసలు శ్రీధర్ పదవీకాలం 2016 డిసెంబర్ 31నే ముగిసింది. కానీ కేసీఆర్ సర్కార్ ఒకసారి రెండేళ్లు, రెండుసార్లు ఏడాది ఎక్స్‌టెన్షన్ ఇచ్చింది. ఐదేండ్లకు మించి ఈ పదవిలో ఉండరాదని రూల్స్ చెబుతున్నాయి. కానీ శ్రీధర్ సీఎండీ పదవిలో తొమ్మిదేండ్లు పూర్తి చేసుకున్నారు. జనవరి 2021లో సింగరేణి సీఎండీగా శ్రీధర్‌ను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసింది.
సింగరేణి మాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ లో శ్రీధర్ ఎక్స్ టెన్షన్ కోసం పెట్టిన రిజల్యూషన్‌ను సెంట్రల్ కోల్ మినిస్ట్రీ ప్రతినిధి వ్యతిరేకించారు. సీఎండీగా శ్రీధర్‌ను కొనసాగించడం కుదరదని, అది కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేదని తేల్చేశారు. అయినా, అప్పటి రాష్ట్ర సర్కార్ సాయంతో ఆర్డినరీ రిజల్యూషన్‌పాస్ చేయించుకొని ఆయన పదవిలో కొనసాగుతున్నారు.తొమ్మిదేండ్లుగా సింగరేణి సీఎండీ పోస్టులో ఉన్న శ్రీధర్ సంస్థలో ఎన్ని అవకతవకలు జరిగినా పట్టించుకోలేదు. అదే సమయంలో ఆయన హయాంలో సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన నిధులను ఇతర ప్రాంతాలకు తరలించడంలో ఆయన పాత్ర కీలకం అని విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు ఆయనకు వర్చువల్ సీఎండీగా పేరుంది. రాష్ట్రమంతటా సంచలనం సృష్టించిన కేసులు సింగరేణిలో చోటుచేసుకున్నా ఆయన క్షేత్రస్థాయికి వెళ్లరని, ఏ సమీక్ష అయినా హైదరాబాద్ నుంచే చేస్తారని విమర్శలు ఉన్నాయి. సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంలో ఉంది. గతంలో పనిచేసిన సీఎండీలంతా కొత్తగూడెంలో ఎక్కువ సమయం ఉంటూ అప్పుడప్పుడు మాత్రమే హైదరాబాద్‌కు వచ్చేవారు. దానికి భిన్నంగా శ్రీధర్ హైదరాబాద్‌లో ఉంటూ అప్పుడప్పుడు మాత్రమే కొత్తగూడెం, కోల్ బెల్ట్‌లో కనిపిస్తారని పేరుంది. వీడియో కాన్ఫరెన్స్‌లో తప్ప ప్రత్యక్షంగా ఆయన్ను చూడటం అరుదని అధికారులు చెబుతుంటారు.

**సీఎం రేవంత్‌రెడ్డిని సీఎండీ బలరామ్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరామ్ మంగళవారం సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. బొగ్గు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తామని, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 1200 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాల కోసం నిరంతరాయంగా అందజేస్తామని సీఎండీ బలరామ్ తెలిపారు. సింగరేణి సంస్థ.. బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా సంక్షేమ కార్యక్రమాల్లోనూ నంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి చేస్తామని సీఎండీ తెలిపారు. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రిని సీఎండీ బలరాం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు ఫైనాన్స్ డైరెక్టర్ హోదాలో పనిచేసిన బలరామ్‌కు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించింది.

# రాష్ట్రానికి నిధుల కేటాయింపు పెరిగేలా చూడండి

మొదటిపేజీ తరువాయి

ఈ అంశాలను ప్రస్తావించారు.
ఈ సమావేశంలో ఇరు వైపులా పలు కీలక అంశాలపై చర్చలు జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు, సహకార సమాఖ్య స్ఫూర్తి, రాష్ట్రాల అభివృద్ధి, పాలసీల రూపకల్పనలో రాష్ట్రాల సూచనలు, గవర్నింగ్ కౌన్సిల్‌లో చర్చించాల్సిన అంశాలు తదితరాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడు కీలక అంశాలపై వెంటనే దృష్టి పెట్టి సహకరించాల్సిందిగా నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్‌ను కోరారు. 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలని కోరారు. ఆరోగ్యం, విద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులను కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 94 (2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయించాలో చొరవ తీసుకోవాలని కోరారు.
రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి అంశాలు, విధాన కార్యక్రమాలు, సహకారంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. సమర్థవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కోఆపరేటివ్ ఫెడరలిజం ప్రాముఖ్యతపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో నీతి ఆయోగ్ కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతలను, రాష్ట్ర అవసరాలను నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి సీఎం తీసుకురాగా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కేంద్రం నుంచి అందవలసిన న్యాయమైన కేటాయింపులపైనా ఇరు పక్షాల మధ్య చర్చ జరిగింది. వినూత్న పాలనా పద్ధతులు, విజయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకునేలా ఏకాభిప్రాయం వ్యక్తమైంది. స్థానిక సమస్యల పరిష్కారంలో మెరుగైన పద్ధతులను అవలంబించాలని నీతి ఆయోగ్ సూచించింది.
ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సెస్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్ కోర్సులను అభ్యసిస్తున్న యువతలో నైపుణ్యాలను పెంపొందించాలని నీతి ఆయోగ్ సూచించింది. సోలార్ ఎనర్జీని వినియోగించుకోవడంపై రాష్ట్రానికి సహకారం ఉంటుందని స్పష్టత ఇచ్చింది. రాష్ట్ర సామర్థ్యాలను పటిష్టం చేయడానికిగాను స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎస్ఐటీ) మెకానిజాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడంపై పరస్పరం చర్చించుకున్నారు.



**సబర్మతి తరహాలో మూసీ రివర్ ఫ్రంట్**

అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలతో పబ్లిక్‌ప్రైవేటు భాగస్వామ్యం మోడల్‌లో గతంలో సబర్మతి రివర్ ఫ్రంట్, నమామి గంగే వంటి ప్రాజెక్టుల తరహాలో మూసీ రివర్ ఫ్రంట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి సాంకేతిక సహకారం అందించాల్సిందిగా నీతి ఆయోగ్‌ను ముఖ్యమంత్రి కోరారు. మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్స్ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ఏర్పాటుకూ సహకరించాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని, అందుకనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కలసి పనిచేయాలని నిర్ణయం జరిగింది.
నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనాలని, చర్చల్లో పాలు పంచుకోవాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రికి నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. గతంలో పాలకమండలి సమావేశాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి పాల్గొనకుండా గైర్హాజరయ్యారు. ఫలితంలేని ఈ సమావేశాల్ల పాల్గొనడం వృథా అని, పల్లీ బఠాణీలు తినడానికి తప్ప దేనికీ పనికిరావని వ్యాఖ్యానించి బహిష్కరిస్తున్నట్లు లేఖ కూడా రాశారు. ఇలాంటి సమయంలో నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం సీఎం రేవంత్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం గమనార్హం. నిర్మాణాత్మక మద్దతు, సహకారాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్

మొదటిపేజీ తరువాయి

ప్లాజాలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. 3 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో 16 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్, 60 దేశవాళీ కైట్ క్లబ్ సభ్యులు పాల్గొని పలు డిజైన్లలో రూపొందించిన పతంగులను ఎగుర వేస్తారని తెలిపారు. వీటితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను స్టాళ్లలో అందుబాటులో ఉంచుతారని పేర్కొన్నారు.

**విజిటర్స్ కు ఫ్రీ ఎంట్రీ**

కైట్ ఫెస్టివల్ లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ప్రదర్శన చూసేందుకు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, సందర్శకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, అసిస్టెంట్ డెరెక్టర్ లు కె. మహేశ్, ఓం ప్రకాశ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు నర్సింలు, మాజీత్, సంధ్యారాణి రామకృష్ణ రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్ సెట్ కార్, శంకర్ సెట్, వివేకానంద, హనుమాన్లు, సద్దాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేకాట శిబిరంపై పోలీసుల దాడులు


**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని కొప్పూరు గ్రామ శివారులో పేకాట శిబిరంపై మంగళవారం టాస్క్ ఫోర్స్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కథనం మేరకు పరకాలకు చెందిన ఎస్ కే బాబా, మడికొండకి చెందిన నూనె చంద్రయ్య, జనగామ బుడగ జంగాల కాలనీకి చెందిన కొడమంచి ఉప్పలయ్య, ముల్కనూర్ కి చెందిన చిత్రాల సమ్మయ్య, రుద్రాక్ష కుమార్ లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి టూ వీలర్ స్కూటీ, ప్లే కార్డ్స్, 4 మొబైల్ ఫోన్లు, రూ.2,18,000 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

## దీపా దాస్ మున్షి ని కలిసిన ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని ముల్కనూర్ సొసైటీ కోపరేట్ బ్యాంకు అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షిని మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే పంచాయతీ, పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేయాలని పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు.

## శాసన మండలి చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన బుద్ధుడు



**చిట్యాల,విశాలభారతి:**నూతన సంవత్సరం సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని తెలంగాణ ఉద్యమ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పొలగొని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు జన్నపాల శ్రీను, రుపాని బిక్షమయ్య, రుపనీ యాదయ్య, యువజన నాయకులు పాకాల దినేష్ , చిట్యాల పట్టణ సీనియర్ నాయకులు గుత్తా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చాతిపై పచ్చబొట్టు వేయించుకున్న అమీజ్

**తొర్రూరు, విశాలభారతి:**
మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ అమీజ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, తిరుపతి రెడ్ల ఫోటోలను చాతిపై పచ్చబొట్టు వేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపాలెం మా సొంత గ్రామం నుండి మొట్టమొదటిసారి 40 సంవత్సరాల చరిత్ర తిరగరాసిన మా గ్రామ దేవుళ్ళు ఇప్పుడు నియోజకవర్గ దేవుళ్ళుగా మారినందుకుగుండె లోపల వారు ఉన్న ఎంతోమంది గుండెల కాపాడిన మా డాక్టర్ రాజేందర్ రెడ్డి జనవరి 4 జన్మదిన సందర్భంగా అభిమానం చాతిపై పచ్చబొట్టు రూపంలో వేయించుకోవడం జరిగిందన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి నియంత పాలనను తిప్పికొట్టి గడీల పాలనను గడిలకే పంపించిన ఓటర్ మహాశయుల యుద్ధానికి సిద్ధంగా ఉండండి ఓటు అనే ఆయుధాన్ని వాడుకోండి అని స్ఫూర్తి నింపిన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పచ్చబొట్టు వేయించుకోవడం జరిగిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సమస్యల కోసం పోరాడుతానని చెప్పిన అతి చిన్న వయసులో రాజకీయ ఆరెంగేట్రంచేసి తలపండిన దయాకర్ రావుని ఇంటికి పంపించిన చరిత్ర మా యశస్విని రెడ్డిల ఫోటోను చేతిపై పచ్చబొట్టు రూపంలో దాల్చడం జరిగిందన్నారు.





# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు,విశాలభారతి:** నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు.మండలంలోని వెలికట్ట గ్రామ శివారు మిషన్ భగీరథ గెస్ట్ హౌజ్ లో పంచాయతీ రాజ్, ఇరిగేషన్ , మిషన్ భగీరథ, రవాణా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని , ఖరీఫ్ లో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరిచ్చి రైతుల కళ్లల్లో ఆనందం నింపాలన్నది నా ఆకాంక్ష అని, అందుకు తొలి అడుగు వేస్తున్నానని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని, సిసి రోడ్లు, మెటల్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా సక్రమంగా అందించేలా చూడాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, మేడారం జాతర సందర్భంగా తొర్రూరు డిపో నుంచి సరిపోయే బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కంకణ బద్ధురాలినై ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర రెడ్డి, పీఆర్ ఏఈ యుగంధర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి తిరుపతిరెడ్డి, పెదగాని సోమయ్య, సుంచు సంతోష్, మేకల కుమార్, రాపాక సత్యనారాయణ, కుమారస్వామి సురేష్ నాయక్, సోమ రాజశేఖర్, మెరుగు మల్లేశం గౌడ్, చాపల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటకంలో మౌలిక వసతులకు పెద్దపీట

- టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రాజెక్టులను పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌లో మంత్రికి వివరించిన ఆఫీసర్లు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అబ్కారీ, పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బేగంపేట లోని హరిత ప్లాజా లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్ట్ లు, హరిత హోటల్స్ నిర్వహణ, ఇతర అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారామంత్రికి వివరించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్ట్ లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్దిష్ట కాల వ్యవధిని నిర్దేశించుకొని, దానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని, నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. రాష్ట్రంలో పర్యాటకుల సంఖ్య పెరగాలంటే అందుకు తగ్గ వసతులు ఉండాలని, ప్రపంచ స్థాయి పర్యాటకులను రప్పించాలంటే ఆ స్థాయి సౌకర్యాలు కలిపించినప్పుడే అది సాధ్యపడుతుందని చెప్పారు. ప్రైవేట్ కు ధీటుగా హరిత హోటల్స్ ను తీర్చిదిద్దాలని, ఆక్యుపెన్సీ రేషియో పెంచుకునేలా వినూత్న మార్గాలను అన్వేషించి ఆదాయం పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్వహణలో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఆదాయంలో ప్రైవేటు హోటల్స్ తో పోటీ పడాలని, ప్రభుత్వంపై ఆధార పడకుండా స్వయం సమృద్ధి సాధించి, ఇతర శాఖలకు మార్గదర్శకంగా నిలవాన్నారు. పర్యాటక శాఖను మరింత లాభాల బాట పట్టించేందుకు నిబద్ధతతో పని చేయాలని అధికారులకు హితవు పలికారు. కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని, మంచి ఫలితాలు వచ్చేలా సమిష్టిగా అధికారులందరూ పని చేయాలన్నారు. అంతకుముందు పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది మంత్రి జూపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, జనరల్ మేనేజర్లు శాంతి, రవీందర్ నాయక్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ఇంజినీర్ల సమస్యలు పరిష్కరించండి

**సీఎంకు విజ్ఞప్తి చేసిన అసోసియేషన్ నాయకులు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల నియామకం త్వరగా చేపట్టాలని తెలంగాణ స్టేట్ విద్యుత్ ఇంజినీర్ల అసోసియేషన్ నాయకులు సీఎం రేవంత్ కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ ను తెలంగాణ స్టేట్ విద్యుత్ ఇంజినీర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రత్నాకర్ రావు, సదానందం ఆధ్వర్యంలో న్యూఇయర్ విషెస్‌తెలిపారు. తెలంగాణలో అన్ని రకాల వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడంలో విద్యుత్ సంస్థలకు సంబంధించిన ఇంజనీర్లంతా నిరంతరం శ్రమిస్తామని, అన్ని రకాలుగా ప్రభుత్వానికి అండగా ఉంటామని సీఎంకు వివరించారు. విద్యుత్ సంస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు సీఎంను కోరారు. కాగా దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ సంస్థల్లో ఇంజనీర్ల పాత్ర చాలా ముఖ్యమైనదని, కష్టపడి పనిచేసి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని, సంస్థ నష్టాలు తగ్గించాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేసినట్లుగా వారు వెల్లడించారు. సీఎంను కలిసిన వారిలో ఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ జనప్రియ, టెక్నికల్ సెక్రటరీ గోపాలకృష్ణ, విద్యుత్ సౌధ బ్రాంచ్ సెక్రటరీ మల్లయ్య ఉన్నారు.



## దరఖాస్తులు స్వీకరించిన కౌన్సిలర్ అనుపమ సుప్రసేనారెడ్డి

**విశాల భారతి, పెద్ద అంబర్‌పేట:** రెండు రోజుల విరామం అనంతరం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మంగళవారం కొనసాగింది. ఇబ్రహీం పట్నం నియోజకవర్గం పెద్ద అంబర్‌పేటమున్సిపాలిటీ పరిధిలో దరఖాస్తులు ఇచ్చేందుకు లబ్ధిదారులు పోటీ పడ్డారు. కుంట్లూరు 24వ వార్డులోని న్యూ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అనుపమ సుప్రసేనారెడ్డి హాజరై 'అభయ హస్తం' దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కాంగ్రెస్‌ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలు అందుతాయన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు సుప్రసేనారెడ్డి, స్థానికులు అశోక్, గణేశ్, నిర్మల, శివ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు డిజిటల్

**సీఎస్ శాంతికుమారి**




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**రాష్ట్రంలోని అన్ని గామ పంచాయితీలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహించిన గ్రామ సభలలో ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు చేపట్టినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి జిల్లా కలెక్టర్లు వివరించారు. అన్ని గ్రామ సభల్లో దరఖాస్తుల కొరత ఏర్పడకుండా ముందస్తుగానే అదనపు దరకాస్తులను అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్లు పేర్కొన్నారు. ఈ అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ చేయడానికి ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందిస్తున్నామని సీఎస్ తెలిపారు.

## వైసీపీకి దాడి వీరభద్రరావు రాజీనామా

- టీడీపీ గూటికి దాడి వీరభద్రరావు
- తండ్రి బాటలోనే దాడి వీరభద్రరావు కుమారులు
- త్వరలోనే చంద్రబాబు, లోకేశ్ లతో దాడి వీరభద్రరావు సమావేశమయ్యే అవకాశం



**విశాలభారతి,ఆంధ్ర ప్రదేశ్:**సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు వైసీపీకి గుడ్ బై చెప్పారు. దాడి వీరభద్రరావుతో పాటు ఆయన కుమారులు జైవీర్, రత్నాకర్ కూడా వైసీపీని వీడారు. ఈ నేపథ్యంలో, దాడి వీరభద్రరావు రాజకీయ పయనం ఎటు అన్న అంశం ఆసక్తికరంగా మారింది. అయితే ఆయన టీడీపీ గూటికి తిరిగి రానున్నట్టు తెలుస్తోంది. దాడి వీరభద్రరావు తన కుమారులతో కలిసి చంద్రబాబు, లోకేశ్ లతో భేటీ కానున్నట్టు సమాచారం. పార్టీలో చేరే అంశంపై చంద్రబాబుతో చర్చించనున్నట్టు కథనాలు వస్తున్నాయి. ఆయన జనసేనలో చేరే అవకాశాలున్నాయని కూడా మీడియాలో ప్రచారం జరుగుతోంది. దాడి వీరభద్రరావు 2014కి ముందు వరకు టీడీపీలోనే ఉన్నారు. 2019లో ఆయన వైసీపీలో చేరారు. అనకాపల్లి నుంచి పోటీ చేయాలని దాడి వీరభద్రరావు భావించినప్పటికీ, ఆయనకు వైసీపీ నాయకత్వం టికెట్ ఇవ్వలేదు. ఇప్పుడాయన రాజీనామాతో అనకాపల్లి జిల్లాలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలినట్టయింది.



## హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జాం

- ఎక్కడికక్కడే నిలిచిపోయిన వెహికల్స్
- వాహనదారుల ఇబ్బందులు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** హైదరాబాద్‌లోని ప్రధాన మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, లక్డీకపూల్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. లక్డీకపూల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ స్థంభించింది. బంజారాహిల్స్ రోడ్ నెం 12, రోడ్ నెం. 1లో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడడంతో ఎక్కడి వాహనాలు అక్కడ చిక్కుకుపోయాయి. ఊహించని రీతిలో వాహనాలు రద్దీ పెరిగిపోవడంతో వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. ఐకియా, గచ్చిబౌలి, నానాక్‌రామ్‌గూడలో రోడ్లపై వాహనాలు కిక్కిరిసిపోయాయి. దీంతో వేల కొద్దీ వాహనాలు రోడ్డలపైనే నిలిచిపోయాయి. కేంద్రం తీసుకువచ్చిన హిట్ &రన్ నిబంధనలకు ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు సమ్మె చేపట్టడంతో.. పెట్రోల్ బంక్‌లకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిన్నటి నుంచి నిలిచిపోయింది. ఇంకో రెండు రోజుల పాటు ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు సమ్మె కొనసాగించే అవకాశం ఉందని వార్తలు రావడంతో పెట్రోల్, డీజిల్ కోసం భారీగా వాహనదారులు పెట్రోల్ బంక్‌లకు ముందు క్యూ కట్టారు. అయితే.. ఈ రోజు సాయంత్రం ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు సమ్మెను విరమించడంతో యధావిధిగా ఈ రోజు రాత్రి వరకు అన్ని పెట్రోల్ బంక్‌లకు పెట్రోల్, డీజిల్ సరఫరా జరగనుంది. అయితే.. ఇప్పటికే బంక్‌ల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తి అయిపోవడంతో బంక్‌ల ముందు నోస్టాక్ బోర్డులు పెట్టారు బంక్ యాజమానులు. అయితే.. ఊహించని రీతిలో రోడ్లపైకి వాహనాలు రావడంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. అయితే.. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ నగరంలోనే కాకుండా.. జిల్లాల్లో కూడా పెట్రోల్, డీజిల్ కోసం బంక్‌లు ముందు వాహనదారులు క్యూకట్టారు.

# సమస్యల పరిష్కారానికి కృషి





## చేనేత రంగానికి చేయూతనిస్తాం

ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ చేనేత రంగానికి చేయూతని అందిస్తామని అన్నారు. చేనేత రంగం చాలా వెనకబడి ఉందని, గత ప్రభుత్వం చేనేత రంగాన్ని విస్మరించిందని దీని ఫలితంగా పద్మశాలీలు బతుకుతెరువుకై వలసలుగా సూరత్, బొంబాయి ప్రాంతాలకు వలసలుగా వెళ్లి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వరంగల్ లో టెక్స్ టైల్స్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని చేపట్టకుండా కాలయాపన చేసిందని, పద్మశాలీలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మేము నిర్వహించబోయే స్కిల్ డెవలప్మెంట్ సంస్థలో చేనేత రంగానికి ప్రాధాన్యత కల్పిస్తామని. చేనేత రంగంలో అనుభవం కలిగిన వ్యక్తులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వన్నాల సాగర్, మండల అధ్యక్షుడు అమరేందర్, ప్రధాన కార్యదర్శి గుండ ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు మార్గం ఉపేందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ టీ యూ నూతన సంవత్సర క్యాలెండర్లను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు.ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కె. సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను విస్మరించిందని తెలిపారు. వారి పోరాటాల ఫలితంగానే ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకత పెరిగిందన్నారు. పీఆర్సీ, ఐఆర్ విషయాలలో ఉపాధ్యాయులకు మేలు జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, పాత పెన్షన్ విధానం కొనసాగింపునకు తన వంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, సామాన్యులకు సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చంద్రప్రకాష్, ఆర్థిక కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు డి. చంద్రమౌళి, నాయకులు సిహెచ్ రమేష్, పి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి

- ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువలని పూర్తి చేయిస్తా
- గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అభయ హస్తం దరఖాస్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి, తాళ్లవెల్లంల గ్రామాలలో "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కాంగ్రెస్ పార్టీ జెండానుఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు ప్రకటించిందని వాటిని 100 రోజుల్లోనే అమలు చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు పథకాలను అమలు చేసిందన్నారు. గ్రామాలు అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రాలు దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువల నిర్మాణాలపై మంత్రులతో సమీక్ష సమావేశం జరిగిందని త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ,అభయహస్తం నోడల్ అధికారి కాజా నజీమ్ అలీ, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీఐ టి.మహేష్, ఎస్ ఐ ఇరుగు రవికుమార్ పాల్గొన్నారు.



## పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని 14వ వార్డులో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ఆధారంగా అర్హులైన వారిని ఆయా సంక్షేమ పథకాల లబ్ధికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఉద్యోగులు విసుక్కోకుండా దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడి మంచి కార్యక్రమం చేపట్టామనే అభిప్రాయం ప్రజల్లో తీసుకురావాలన్నారు. జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు.సీఎం రేవంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రజాపాలన సాగుతుందని అన్నారు. అధికారులు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు తీసుకోవడానికి ప్రజల వద్దకే వస్తారన్నారు. పదేళ్ల గడీల పాలన అంతమై రాష్ట్రంలో ప్రజా పాలన ఆరంభమైందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మున్సిపల్ కమిషనర్ సరస్వతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం అభయ హస్తాం

**నేరేడుచర్ల, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టి పేదల పాలిట వరం అభయ హస్తం పథకం అని కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు. నేరేడుచర్ల పురపాలక పరిధిలోని 10 వ వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు తో అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నూకల సుగుణ మాట్లాడుతూ అర్హులైన పేద వర్గాలందరూ తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని వంద రోజులలో అన్ని గ్యారెంటీలు అమలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు



ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య ,పిఎసిఎస్ సభ్యులు తాళ్ల రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసమే ప్రజా పాలన

- బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం
- ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట,విశాలభారతి :** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగానే 6 గ్యారెంటీల అమలుకు ప్రజాపాలనను నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మండలంలోని ఎండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వము కాదని, చేతల ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 48 గంటల్లోనే 2 హామీలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. మహిళ లకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతోపాటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 5 లక్షల నుండి 10 లక్షల పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా పాలన ద్వారా 6 గ్యారంటిలను తప్పక అమలు చేసేందుకే ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. 9 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఒక్కరికి కూడ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇస్తుందని వెల్లడించారు. రేషన్ కార్డు లేకపోయినప్పటికీ ఆరు గ్యారెంటీ లకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన పేద మహిళలందరికీ నెలకు రూ.2500 చొప్పున ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా 500 కి గ్యాస్ సిలిండర్ ఇవ్వడంతో పాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.15000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12000, స్వంత స్థలం ఉండి ఇల్లు లేని వారికీ ఇళ్లు కట్టుకొనేందుకు ఇందిరమ్మ ఇల్లు కింద 5 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం లేని వారికీ ప్రభుత్వం స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గ్రామ సర్పంచ్ దండి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శిరీష,తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, జెడ్ పిటిసి జీడీ బిక్షం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు,ఎంపిటిసి కుంట్ల సరిత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోతిగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్, కుంట్ల వెంకట నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాముని అక్షింతలు అందజేత

**దేవరుప్పుల, విశాలభారతి:** ఈ నెల 22 వ తేదీన మధ్యాహ్నం 12:20 గంటలకు అయోధ్యలోని భవ్య రామ మందిరంలోని విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రపంచంలోని ప్రతీ హిందువుకు రాముల వారి అక్షింతలు అందజేసి శ్రీరామ మందిర దర్శనానికి ఆహ్వానం పలుకుతున్నట్లు తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలుపుతూ రాష్ట్రంలోని ప్రధాన నగరాలతో పాటు గ్రామం,తండాల్లో కూడా రాముడి అక్షింతలు చేరేలా చేస్తున్నామని,అందులో భాగంగానే దేవరుప్పుల మండలంలోని అన్ని గ్రామాలకు,తండాలకు అక్షింతలు చేరవేస్తున్నామని అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని బస్టాప్ ఆవరణలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిననంతరం భక్తితో ప్రతి ఒక్కరూ అక్షింతలు స్వీకరించగలరని తీర్థక్షేత్ర ట్రస్ట్ జిల్లా సంయోజక సభ్యుడు మాచాల రవీందర్ తెలిపారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో ట్రస్ట్ సభ్యులు శ్రీ రామఆంజనేయ స్వామి భక్తులు,అక్షింతలతో శోభాయాత్ర చేశారు. కార్యక్రమంలో సంయోజక సభ్యులు తోటకూరి పాండు కృష్ణ, తంబాల వెంకటేశ్వర్లు శర్మ,దుబ్బ రాజశేఖర్ గౌడ్,లేగ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో పాల్గొన్న మంత్రి

**తిరుమలయపాలెం, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్త ఆరు గ్యారెంటీ ల పథకాలు ప్రజా పాలన ద్వారా ఎంపీడీవో దరఖాస్తులు స్వీకరించారు ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వారి చేతుల మీదగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో పాటు పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరైన మాజీ మంత్రి

**మరిపెడ,విశాలభారతి:** మండలంలోని తాళ్ళ ఊకల్లులో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు, మరిపెడ మాజీ సర్పంచ్ కి"శే" కొంపెల్లి రాంరెడ్డి గారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళ్ళు అర్పించిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతిరాథోడ్ గారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, డోర్నకల్ మండల అధ్యక్షుడు నున్న రమణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు పంపిణీ



**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని పేరూరు గ్రామంలో శ్రీ అయోధ్య సీతారాముల అక్షంతలు గడపగడపకు ప్రతి ఇంటికి అందజేశారు. ఈ పవిత్రమైన అక్షంతలను గ్రామస్తులు పవిత్రంగా స్వీకరించారు అయోధ్య రాముని అక్షింతలకు మహిళలు హారతి పట్టీ భక్తి శ్రద్ధలతో స్వీకరించారు . అయోధ్య రాముని అక్షింతలు తమ ఇంటికి వద్దకు రావడంతో ప్రజలు మరియు భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు సీతారామచంద్రస్వామి, ఆలయ పూజారి రవీంద్ర చారి, పేరూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**దేవరుప్పుల, విశాలభారతి:** ధర్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బల కొండయ్య తల్లి మూడు రోజుల క్రితం మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి కొండయ్యను,కన్నెబోయిన రవిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్,ధర్మపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు సంఘీ కుమార్, సీనియర్ నాయకులు సోమనర్సయ్య,మాసంపల్లి మహేందర్,రెడ్డి రాజుల రమేష్ ,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, యూత్ నాయకులు ఉప్పుల ప్రకాష్,కొంగరి ఉమేష్, ధర్మపురం గ్రామ నాయకులు రుద్రోజు చారి,నర్ర సోమయ్య, ఏదుల ఉప్పలయ్య,ఎడెల్లి యాకయ్య,కన్నెబోయిన అంజయ్య,పులిగిల్ల శోభన్, దేవరుప్పుల టౌన్ సోషల్ మీడియా రెడ్డి రాజుల ఎల్లప్ప, పాల్గొన్నారు.



## ప్రజాపాలనే ప్రభుత్వ లక్ష్యం

**చిట్యాల, విశాలభారతి:** ప్రజాపాలనే ప్రభుత్వ లక్ష్యమని చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటి రెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12వ వార్డులలో "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల వద్దకు ప్రభుత్వం పాలన ఉంటుందని ప్రజా పాలనే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లోనే అమలు చేస్తుందని, అర్హులందరూ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి,డిప్యూటీ ఎమ్మార్వో రాగ్య నాయక్, కౌన్సిలర్లు రేముడాల లింగస్వామి, గోధుమ గడ్డ పద్మ, సిలివేరు మౌనిక,కోనేటి కృష్ణ,బెల్లి సత్తయ్య, మున్సిపాలిటీ మేనేజర్ నుజహత్ పాతిమ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని కలిసిన బేడ బుడగ జంగాల నాయకులు

**నకిరేకల్, విశాలభారతి:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను చిట్యాల బేడ బుడగ జంగాల నాయకులు మంగళవారం రోజు నకిరేకల్ లో ఎమ్మెల్యే నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బేడ బుడగ జంగాల సమస్యలని ఎమ్మెల్యేకి వివరించగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణ, సల్ల రాజు, కళ్లెం నరసింహ, పర్వతం బుచ్చయ్య,సల్ల లక్ష్మణ్,పర్వతం జీడయ్య,కళ్లెం మెస్సయ్య,కళ్లెం అంజయ్య, కళ్లెం సైదులు,కళ్లెం వెంకటేష్, శిరషాల నరసింహ,సల్ల రామచంద్రు కళ్లెం చంటి, సల్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# రక్త దాన శిభిరం ఏర్పాటు

**మిర్యాలగూడ, విశాలభారతి:** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి పుట్టిన రోజును పుర్కరించుకొని మంగళవారం 26, 40 వ వార్డు కౌన్సిలర్ల సలహాదారు పొదిల వెంకన్న ఆధ్వర్యంలో స్థానికంగా రక్తదాన శిభిరం నిర్వహించారు. ప్రజా సేవకుడు రఘువీర్ రెడ్డి సహకారంతో పేదలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జిల్లా నేతలు గాయం ఉపేందర్ రెడ్డి, పగిడి రామలింగ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణ, మహిళా అధ్యక్షురాలు వింజమూరు లలిత, తుమ్మల రాజశేఖర్ మండల పార్టీ జనరల్ సెక్రటరీ బొంగరాల కిరణ్ ఉన్నారు.



# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా వర్తింప చేస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి విలేజ్ లో ఏర్పా టు చేసిన గ్రామ సభలకు హాజరై మాట్లాడారు. గ్రామ స్థాయిలో అన్ని పార్టీలు చర్చించుకొని కమిటీలను వేసుకోవాలని అర్హులైన లబ్ధిదారులను గుర్తించే బాధ్యత కమిటీలదే అన్నారు. అధికారులను సమన్వయపరిచి నిజమైన వారికి స్కీమ్ లను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, జిల్లా నాయకులు గాయం ఉపేందర్, చక్రి తదితరులున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

**పీఎసీఎస్ మాజీ చైర్మన్ కోటిరెడ్డి**



**మిర్యాలగూడ, విశాలభారతి:** అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ... మిర్యాలగూడ పీఏసీ ఎస్ మాజీ చైర్మన్, 10వ వార్డు ఇం చార్జ్ పగడాల కోటి రెడ్డి అన్నారు. మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డిని హైదరాబాద్ లో కలిసి ఆయనకు విషెస్ చెప్పారు. అదే విధంగా మాజీ మంత్రి జానారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడారు. రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వానికి భిన్నంగా అన్ని శాఖల పనితీరుపై సమీక్ష చేయడంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి నేరుగా సామాన్య ప్రజలకు కలుస్తుండ్రన్నారు. పార్టీని పటిష్ఠ పరిచేందుకు ప్రజలకు సేవలు అందించేందుకు పార్టీ శ్రేణులు ముందు వరసలో ఉండాలన్నారు. వారి వెంట కాంగ్రెస్ నేతలు ఎస్ కె. నజీమ్, పులి సాయి కుమార్, మలిగి రెడ్డి వెంకట్ రెడ్డి, చేకూరి ప్రసాద్, కప్పల విష్ణు ఉన్నారు.



# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ విశాల

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిలకు కేశంపేట జడ్పీటీసీ దంపతులు తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి వారికి బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- షాద్ నగర్,విశాలభారతి

# ప్రజాభవన్ గేటు కూడా తాకనివ్వను

- గత ప్రభుత్వంకు దోచుకోవడం, దాచుకోవడమేపని
- ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందడమే ప్రజాపాలన లక్ష్యం
- ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



**పినపాక, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఓటమికి కృషిచేసిన ఏ ఒక్కరికి పార్టీలో చోటు లేదని, ప్రజా భవన్ గేటు కూడా తాకనివ్వనని , గత ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లక్ష్యమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పినపాక మండలం సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ గ్రామ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల హామీలు ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమాలు ఈనెల 6వ తేదీ వరకు ఉంటాయని, అధికారుల నేరుగా ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తు స్వీకరిస్తారన్నారు.ఈ ప్రజా పాలన గ్రామసభలో మహాలక్ష్మి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి, చేయూత పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరు వృద్ధాప్య పింఛన్లు,గ్యాస్, రేషన్ కార్డులు,పోడు భూమి పట్టాలు గురించి ప్రతి ఒక్క సమస్యను ఈ ప్రజా పాలనలో పెట్టండన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో వారిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన మణుగూరులో ప్రజాభవన్ లో అందుబాటులో ఉంటానని, ఏ పని కావాలన్నా ఎవ్వరికి కూడా రూపాయి ఇవ్వొద్దని అలా ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. అలాంటి వారిని కనీసం ప్రజాభవన్ గేటు కూడా తాకనివ్వనన్నారు. తన ఓటమి కోసం బీఆర్ఎస్ లో పని చేసిన ఏ ఒక్కరిని కూడా తన వద్దకు రానివ్వను అని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారెవరు వాళ్ళని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అపోహలు పెట్టుకోవద్దని తన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ రూపవతి, ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు కొరసా ఆనంద్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తుల గడువు పొడిగించాలి

- జనవరి 6లోపే అందరు అప్లై చేసుకోవాలి అనటం సరికాదు
- సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు.

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు నిరుపేదలు దరఖాస్తు చేసుకునేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన గడువును పొడిగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయం ధర్మ బిక్షం భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు దరఖాస్తు చేసుకునే ఫారంలో నేటికీ ప్రజల్లో సందిగ్ధత నెలకొని ఉందన్నారు. దరఖాస్తు ఫారం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని వాటిని నాయకులు సైతం నివృత్తి చేయలేకపోతున్నారని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో నేటికీ చెప్పలేదని, అలాగే కౌలు రైతులు, భూ యాజమాన్య రైతులు రైతు భరోసాకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో స్పష్టంగా లేదన్నారు. ఇలాంటి అనుమానాలు ప్రజల్లో చాలా ఉన్నాయని వాటిని నివృత్తి చేసుకునేందుకు నేటి వరకు అధికారులు, నాయకులు చుట్టూ తిరుగుతున్న సంఘటనలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇలాంటి తరుణంలో చాలామంది ప్రజలు దరఖాస్తు ఫారాలు తీసుకున్నారు తప్ప ప్రజా పాలనలో అందజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు పేదల్లో చాలామంది నిరక్షరాస్యులు ఉన్నారని వారికి పథకాల పట్ల ఎలాంటి అవగాహన లేదని ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ దరఖాస్తు గడువు పొడిగించడం కుదరదని జనవరి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆ తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని చెప్పడం సరి కాదన్నారు. ఈ విషయాలని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని నిరుపేదలకు లబ్ధి చేకూరేలా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా దరఖాస్తుల గడువు తేదీని పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు నిమ్మల ప్రభాకర్, పెండ్ర కృష్ణ, అయితే గాని కామేష్, గాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు చేరువయ్యేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**కెనరా బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్**



**షాద్ నగర్,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపడుతుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట కెనరా బ్యాంక్ మేనేజర్, నోడల్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి, కోనాయిపల్లి గ్రామాలలో విజయ సంకల్ప యాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చౌలపల్లి గ్రామ సర్పంచ్ గూడ వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో, అలాగే కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందాలననే లక్ష్యంతోనే వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. దేశ ప్రతిష్టతను ప్రపంచ దేశాలకు తెలిపిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం గత సంవత్సరం నవంబర్ 15న మొదలై ఈ సంవత్సరం జనవరి 26న ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రొల్లు రఘు రాములు గౌడ్, బ్యాంక్ సిబ్బంది వెంకటేష్, నందీశ్వర్, గ్రామ కార్యదర్శి వెంకటేష్, గ్రామస్తులు కృష్ణయ్య గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**దేవరకొండ, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. దేవరకొండ కొండ మల్లేపల్లి మండలం దేవరోని తండా, చిన్న అడిశర్ల పల్లి గ్రామాలలో, దేవరకొండ మున్సిపాలిటీ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాలలో దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులతో మాట్లాడి ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు తెలుసుకుని వారికి అవగాహన కలిగించారు. దరఖాస్తు దారులకు దరఖాస్తు నింపడంలో అధికారులు, సిబ్బంది అవగాహన కలిగించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను విధిగా రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ప్రస్తుతానికి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ గృహాలు, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, ప్రజలు ఆయా పథకాలకు అర్హులైన వారు ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు. దేవరోని తండాలో మిర్చి పంట పరిశీలించి అధికారులు, రైతులతో చర్చించారు. మిర్చి పంటను మరింత ప్రోత్సహించాలని అక్కడి రైతులను కోరారు. పత్తి పంట వేసి ఆర్థిక ఇబ్బందులతో సిద్ధమవుతూ అవుతున్నందున దాని స్థానంలో మిర్చి పంట వేసుకుంటున్నట్లు రైతులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి. ఓ శ్రీరాములు,కొండ మల్లేపల్లి మండల ప్రత్యేక అధికారి, చేనేత జౌళి శాఖ ఏ.డి. ద్వారక్,తహశిల్దార్ దివ్య రెడ్డి, ఎంపీడీవో బాలరాజ్, ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు సర్పంచ్ లు ఇస్లావత్ రాకేష్, గడ్డం శ్రీరాములు, దేవరకొండ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కౌన్సిలర్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, పాల్గొన్నారు.

# 70,953 దరఖాస్తుల స్వీకరణ

- అన్ని కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలోని ప్రజా పాలన కార్యక్రమంలో నాలుగవ రోజు ప్రజల నుండి 70953 దరఖాస్తులు స్వీకరించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. మంగళ వారం నాలుగవ రోజు జిల్లాలోని 73 గ్రామ పంచాయతీలలో 58679 దరఖాస్తులు అలాగే 19 మున్సిపాలిటీ వార్డులలో 12274 ప్రజల నుండి మొత్తం 70953 దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు తప్పక ఉండాలని , కౌంటర్ల వద్ద పారదర్శకతతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి రసీదులు తప్పక అందించాలని తెలిపారు. ప్రజలకు అభయ హస్తం దరఖాస్తు పూరింపులో హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. అదేవిదంగా నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని నిర్దేశించిన విదంగా ప్రజా పాలన జనవరి 6 వరకు నిర్వహిస్తాని, నిర్దేశించిన విదంగా సిబ్బంది క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని ఈ సందర్బంగా సూచించారు.

# ప్రజాపాలనలో ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**



**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:** పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల ఇచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.
ప్రజా పాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు రిజిష్టర్ లో నమోదులు చేస్తూ జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎదురయ్యే సమస్యలను సిబ్బంది నివృత్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి దరఖాస్తులో ఇచ్చిన అన్ని కాలాలు పూర్తి చేయాలని చెప్పారు. దరఖాస్తులోలు ఖాళీలు ఉంటే ఆయా లబ్ధిదారులను వివరాలు అడిగి సమగ్ర సమాచారం నమోదు చేయాలని చెప్పారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల గ్రామసభల్లో ప్రజలు ఇచ్చే దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 4వ రోజు 75 గ్రామ పంచాయతీల్లోను, 3 మున్సిపల్ వార్డులలో కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. 52962 గృహాల లబ్ధిదారుల నుండి 51484 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా హెల్ప్ డెస్క్ లు, ప్రభుత్వ సిబ్బంది ద్వారా తగు సలహాలు, సూచనలతో పాటు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పాటు ప్రజలు ఇచ్చే ఇతరత్రా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమం ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. 5వ రోజున అనగా 3వ తేదీన యధావిధిగా నిర్దేశించిన షెడ్యూల్ జరుగుతాయని చెప్పారు. 5వ రోజు 26 మున్సిపాలిటీలతో పాటు 46 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరుగుతాయని చెప్పారు. ఆయా వార్డులు, పంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తులు ప్రతి ఇంటికి ఉచితంగా అందించినట్లు చెప్పారు.




# జూనియర్ కళాశాల సిబ్బందిచే సర్పంచ్ కు సన్మానం

**పినపాక, విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శేషుబాబు మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా అందబోతున్న ఆరు గ్యారెంటీల ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని ఎంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ,పంచాయతీ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమానికి మా ప్రాంగణం వేదికగా నిలవడం సంతోషాన్నిచ్చిందని దీనికి ముఖ్య కారకులైన స్థానిక సర్పంచ్ గోగ్గల నాగేశ్వరరావుకి కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గోగ్గల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో 325 దరఖాస్తులు వచ్చాయని వీటన్నిటిపై సమగ్రంగా అధికారులచే విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల ప్రజలు ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలను అందించే ఉద్దేశంతో బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ప్రభుత్వ పథకాలు చాలా దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే గాంధీకి శాలువాతో పూల బోకే శలువా కప్పి సత్కరించారు .ఈ సందర్భంగా మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ రాబోవు సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రతినిత్యం ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలే ఎజెండాగా భావిస్తూ ప్రజా సేవలో ఉండాలని మల్లారెడ్డి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రతినిత్యం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,నాయకులు ఊరిటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.




# డీజీపీ కార్యాలయంలో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

**విశాలభారతి,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ డీజీపీ కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డీజీపీ రవి గుప్తా పోలీసు శాఖలో బాధ్యతలు ఒత్తిడితో కూడుకున్నవని, మినిస్టీరియల్ సిబ్బంది శాఖకు వెన్నముకలాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. శాంతి భద్రతలను మెరుగు పరచడానికి జట్టుగా, కుటుంబ సభ్యులుగా అందరూ కలిసి పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది వేగంగా స్పందిస్తే ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుందని ఆయన చెప్పారు. సిబ్బంది ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. పోలీసు సిబ్బంది కలిసి పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. డీజీపీ కార్యాలయ తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి టి. శివరంజని ప్రారంభోపన్యాసం చేయగా సంఘం అధ్యక్షుడు సి.పవన్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీలు శిఖా గోయల్, అభిలాషా బిస్త్, మహేష్ ఎం. భగవత్, సంజయ్ కుమార్ జైన్, ఐజీలు ఎం. రమేష్, తరుణ్ జోషి, స్టీఫెన్ రవీంద్ర, సీఐడీ ఎస్పీ అపూర్వ రావు, ఎఐజీ నాగరాజు ఈ వేడుకలలో పాల్గొన్నారు. డీజీపీ కార్యాలయ తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, దుర్గా రెడ్డి పాల్గొన్నారు.



# అర్హులందరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

**కాంగ్రెస్ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ లో సంక్షేమ పథకాల కొరకై దరఖాస్తు కేంద్రాల ఏర్పాటు చేశారు.ఈ మేరకు జగదీశ్వర్ గౌడ్ పరిశలించి మాట్లాడారు.నేటి నుండి 6 వ తేదీ వరకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని, ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలన కేంద్రాలలో ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలకు సంబందించిన అన్ని రకాల దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచి,వాటికీ సంబందించిన అధికారులు,మా సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని,ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ప్రజా పాలన దరఖాస్తులో మహాలక్ష్మి, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి,చేయూత గ్యారంటీల లబ్దికొరకు అప్లై చేసుకోవచ్చన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేనివారికి ఇంటి స్థలం,5 లక్షల రూపాయల సాయం, ఉద్యమకారులు,అమరవీరుల కుటుంబాలకు 250 చదరపుగజాల ఇంటి స్థలం,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్,చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పింఛన్ మరియు దివ్యాంగులకు 6000 రూపాయల పింఛన లబ్దికొరకు అప్లై చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హమీద్,నియోజకవర్గ నాయకులు మహిపల్ యాదవ్,డివిజన్ నాయకులు రహీం,మునఫ్ ఖాన్,ఖాజా, ఫైజల్,అంజద్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు..





# తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిని కలిసిన ఈరవత్రి

**బాల్కొండ, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా నియమితులై తొలిసారిగా రాష్ట్రానికి విచ్చేసిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీని బాల్కొండ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




# క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**కూకట్ పల్లి, విశాలభారతి:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడాలోని ఫుల్ గాస్పెల్ చర్చి లో క్రిస్టమస్ వేడుకల సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమంలో మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి క్రిస్టియన్ సోదరి సోదరమణులకు బట్టలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరి సోదరమణులకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు లోపంవలన, సమన్వయం లోపం వలన క్రిస్మస్ పండుగ తర్వాత బట్టలు రావడం చాలా బాధాకరమైన విషయమని, ఇంకా కూడా కొన్ని చోట్ల చర్చిలలో బట్టలు రాలేదని మా దృష్టికి వచ్చినది, అస్తవ్యస్థతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారుని, ఏది ఏమైనా సకాలంలో పండుగ లోపు బట్టలు పంపిణీ చేస్తే పేద ప్రజలు సంతోషించే వారని, ఇక నుండి సకాలంలో పండుగ లోపు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేసారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ అన్ని మతాల వారిని ఆదరిస్తూ అందరి అభిమానాలను చూరగొంటు రాష్ట్రంలోని అన్ని మతస్థుల సంక్షేమం కోసం కృషి చేశాడని, పేద ప్రజలకు ఒక తండ్రిగా ఒక పెద్ద అన్నగా కేసీఆర్ అండగా నిలిచే వారని, సకాలంలో పండుగ లోపు బట్టలు అందేలా చేయడం జరిగినదని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండగను పురస్కరించుకుని క్రిస్టియన్ సోదరి సోదరమణులకు బట్టలు పంపిణి చేయడం జరిగినదని అందులోభాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా కాలనీ లోని ఫుల్ గాస్పల్ లో చర్చి లో అర్హులైన పేద క్రిస్టియన్లకు క్రిస్మస్ బట్టలను పంపిణీ చేయడం జరిగినదని, పేద క్రిస్టియన్లకు నూతన బట్టలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడు పండుగను సంతోషంగా జరుపుకోవడానికి బట్టలు పంపిణి చేయడం జరిగినది అని, క్రిస్మస్ సోదర సోదరిమనులకు కిస్టమస్ శుభకాంక్షలు తెలియ చేస్తునని ,అర్హులైన ప్రతి పేద వారికీ అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, మోజేశ్, పాస్టర్లు ఇజ్రాయిల్ ,సత్యరాజ్, కర్ణాటక రాజు,సురేష్ కుమార్, రాజు, గోపి, ముఖేష్, దేవదాసు, ఫిలిప్, సుమన్ ,నాగభూషణం చర్చ్ పాస్టర్లు,క్రిస్టియన్ సోదరి సోదరమణులు తదితరులు పాల్గొన్నారు.



# హిట్ అండ్ రన్ నూతన జీఓ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

**బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** పటాన్ చెరువు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నూతన జీవో ప్రకటించిన సందర్భంగా హిట్ అండ్ రన్ కేసులో ఏడు లక్షల జరిమానా పదేళ్లు జైలుశిక్ష జీవో రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ చౌరస్తాలో లారీ, డీసీఎం, ట్రక్కు, టాక్సీ, బస్సు డ్రైవర్ లతో కలిసి మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం రవిసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జీవో ను రద్దు చేయాలని లేనిపక్షంలో ఎన్ని రోజులైనా సమ్మెకు కూర్చుంటామని కార్మిక డ్రైవర్ల పక్షాన కార్మిక నాయకుడు రవిసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసిన ఆసిఫ్ అలీ



**కల్వకుర్తి, విశాల భారతి:** రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ మంగళవారం సచివాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళాలని, ప్రజా పాలనకు సంబంధించిన ఆరు గ్యారెంటీల పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని సూచించినట్లు ఆసిఫ్ అలీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాం వచ్చిందని, ఈ ఇందిరమ్మ రాజ్యంలో సుభిక్ష, సంపూర్ణ పాలన అందిస్తామని తెలిపారన్నారు. ఎన్నికలలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు.



# బడుల్లోనే నాణ్యమైన విద్య

**షాబాద్ మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్**

**షాబాద్, విశాల భారతి:** సర్కార్ బడుల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని షాబాద్ మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్నగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు లిఖిత కుమారుని పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమవంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్మును ఎంచుకొని, ఏకా గ్రత పట్టుదలతో లక్ష్మును సాధించుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పండి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సునిత ఉపాధ్యాయులు జంగయ్య తదితరులున్నారు.



# సీఎంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రియతమ నేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మంగళవారం వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేద వర్గాలకి అట్టడుగు స్థాయి వర్గాలకి కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు చేరే విధంగా కృషి చేస్తామని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తామని, ప్రభుత్వ కార్యాక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సిదంగా ఉండాలని అన్నారు.



# ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యాలయాల పర్యవేక్షణ

- **అదనంగా ప్రజాపాలన సెంటర్ ఏర్పాటు**
- **కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్**

**కూకట్ పల్లి, విశాలభారతి :** కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్ధర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, లలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ సెంటర్ ను మంగళవారం కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో జారీ చేయబడిన పథకాలకొరకు దరఖాస్తు చేసుకోవాలని రాజీవ్ గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ పక్కన అదనంగా సబ్ధర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, మధ్య ఏర్పాటు చేసిన సెంటర్ ను సందర్శించిచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్ధర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, యూసఫ్ నగర్ లలో నివసిస్తున్న పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్కే సొసైటీలో ఉన్న సెంటర్ దూరం కావడంతో రైల్వే ట్రాక్ పై నుండి దాటి వెళ్లే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ముందుగానే ఆలోచించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని అదనంగా సెంటర్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలుపగా మంగళవారం అదనంగా ఈ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అమిత్, సయ్యద్ రియాజ్, అస్లాం, షేక్ రఫీక్, షాహిద్, ముత్యాల దుర్గ, శమ, తయ్యబా, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ మంగళవారం ముఖ్యమంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.






# డబిల్ పూర్ లో రామ తీర్ధ అక్షింతల కలశా శోభయాత్ర

**మంగళ హారతులు, కొబ్బరికాయలతో స్వాగతం పలికిన గ్రామస్తులు**

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామానికి అయోధ్య రామ తీర్ధ క్షేత్ర ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతల కలశా శోభాయాత్ర చేరుకుంది. డబిల్ పూర్ గ్రామ ప్రధాన విధులకుంట నిర్వహించిన ఈ శోభాయాత్రకు గ్రామస్తులు మంగళహారతులు కొబ్బరికాయలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ శోభ యాత్రలో పాల్గొన్న మేడ్చల్ మండల ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి రెడ్డి, స్థానిక సర్పంచ్ గీత భాగ్యరెడ్డిలు పాల్గోన్నారు. సందర్భంగా ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, సర్పంచ్ గీతా భాగ్య రెడ్డి లు మాట్లాడుతూ రామ తీర్ధ అక్షింతల కలశా శోభయాత్రలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలి పిలుపునిచ్చారు. అయోధ్య రామ తీర్ధ క్షేత్ర ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతల కలశా శోభాయాత్రకు మహిళలు గ్రామ ప్రజలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. రామ తీర్థ అక్షింతల కలశాన్ని హారతులు కొబ్బరికాయలు కొట్టి పూజించి భక్తిశ్రద్ధలు తో మమైకమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బి నాయకులు సారా శ్రీనివాస్. తలారి అశోక్. గంగారం. తలారి సుదర్శన్. ఉప సర్పంచ్ సత్యనారాయణ. పేరుకు మల్లేష్. కొమ్ము కుమార్. నక్క రాజేష్. ఎర్ర వెంకటేష్. పుల్లబోయిన అశోక్. పానుగంటి ప్రవీణ్ కుమార్. నిరంజన్ దాస్. భక్తులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


## పార్టీలు, కులమతాలకు అతీతంగా
# ప్రభుత్వ పథకాలు

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ఆరు గ్యారంటీల ప్రభుత్వ పథకాలను పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకారాన్ని మందమర్రి మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్ నల్లాల బాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పాల్గొని దరఖాస్తులను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆరు గ్యారంటీల పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ శేషాద్రి, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సోతుకు సుదర్శన్, గుడ్ల శ్రీను, నర్సోజి, మహంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

- **100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తాం**
- **పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి అత్యధిక స్థానాలు**
- **కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ అంటేనే పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ పథకాలు అందిస్తూ ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని శిలార్ పల్లి 6వ వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఠాగూర్ యువజన సంఘం నిర్వాహకులు చిగుళ్లపల్లి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన అమ్మ అన్నపూర్ణ కార్యక్రమంలో భాగంగా వితంతువులు, వికలాంగులు, నిరుపేదలైన ఒంటరి మహిళలకు బియ్యం సరఫరా చేసే కార్యక్రమంతో పాటు పాఠశాల విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ తదితర కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 48 గంటల లోపు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు ప్రారంభించడం జరిగిందని అని తెలిపారు. సిలార్ పల్లిలో సిసి రోడ్ల నిర్మాణం విద్యుత్ స్తంభాల ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారం కోసం కృతనిచ్చేంత పని చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మొదటి సారి సిలార్ పల్లికి వచ్చిన కసిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, బాలు నాయక్, గోరేటి శ్రీను, సిల్వర్ జూబ్లీ క్లబ్ చైర్మన్ చింతల వెంకటరమణారెడ్డి, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చలాన్లపై రాయితీని సద్వినియోగం చేసుకోండి

**భీమదేవరపల్లి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ చలాన్లపై కల్పించిన రాయితీ సదుపాయాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై ప్రభుత్వం భారీగా రాయితీ ప్రకటించిందన్నారు. ద్విచక్ర వాహనాల నుంచి భారీ వాహనాల వరకు 50శాతం నుండి 90శాతం వరకు ప్రభుత్వం రాయితీ ప్రకటించిందని, జనవరి 26వ తేదీ వరకు ఈ రాయితీ అందుబాటులో ఉంటుందన్నారు. ద్విచక్ర వాహ నాలకు 80శాతం, ఆటోలకు 60శాతం రాయితీ ఉందన్నారు. డిసెంబర్ 25 తర్వాత చలాన్లు పడిన వాహనదారులు వంద శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు.



## విద్యుత్ షాక్ తో ఒగ్గు కళాకారుడు మృతి

**షాబాద్, విశాల భారతి:** విద్యుత్ షాక్ తో ఓ ఒగ్గు కళాకారుడు మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిదిలోని చందనవెల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. షాబాద్ ఎస్పీ మహేశ్వర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు శివకుమార్ (50) మృతి చెందాడు. షాజాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామానికి చెందిన కందివనం మల్లేష్ గౌడ్ తన ఇంటి వద్ద ఎల్లమ్మ కళ్యాణం నిర్వహించారు. ఒగ్గు కథ కళాకారుడు శివకుమార్ తన బృందంతో మైక్రో కథ చేపేందుకు మౌత్పీసు తీసుకోగా దానికి విద్యుత్ షాక్ వచ్చి శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## బంకులకు పోటెత్తిన వాహనదారులు

**షాబాద్, విశాల భారతి:** మోటారు వాహనాల చట్ట సవరణను నిరసిస్తూ తెలంగాణలో ఆయిల్ ట్యాంకర్ల యజమానులు ధర్నా చేపట్టడడంతో వాహనదారులు మంగళవారం షాబాద్ మండల పరిధిలోని పెట్రోల్ బంక్లకు పరుగులు తీశారు. మూడురోజులు పాటు సమ్మె ఉండవచ్చనే నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ పోసుకునేందుకు వాహదారులు బారులు తీరారు. ఆయిల్ ట్యాంభక్త యజమానులు సాయంత్రం ధర్నా విరమిస్తున్నట్లు తెలపడంతో వాహనదారులు కాస్తా ఊపిరిపీల్చుకున్నారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ నాయకులు పామెన నర్సింహులు, జాకీరషరీఫ్**

**షాబాద్, విశాల భారతి:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని కాంగ్రెస్ నాయకులు పామైన నర్సింహులు, జాకీర్షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం షాబాద్, పోతుగల్ తదితర గ్రామాలల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ప్రజా పాలనను చేపట్టిందన్నారు. గ్రామాల్లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పేదోడికైన ఇళ్లు ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ సర్పంచ్ ఇస్కృత్వేగం, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆయూబ్, పామెన రాజు, చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులున్నారు. షాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో దరవాస్తులను స్వీకరిస్తున్న అధికారులు. ప్రజా ప్రతినిధులు





## నూతన సంవత్సరంలో
# ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలి

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ సంతోషి మ్యారేజ్ బ్యూరో ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను కమిటీ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుశీల మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాండే సుశీల, ప్రెసిడెంట్ భూతం భూమయ్య, వైస్ ప్రెసిడెంట్ కందుకూరి నర్సయ్య, కో వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి మురళి, ప్రధాన కార్యదర్శి గజ్జెల మల్లేష్, కోశాధికారి అంతడుపు మధుకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వివేక్ ను సన్మానించిన గౌడ సంఘం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం ప్రజా పాలన కార్యక్రమ పర్యటనలో భాగంగా మందమర్రికి విచ్చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఆయనకు శాలువా.. పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దూలం కనుకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేష్ గౌడ్, కత్తి నర్సాగౌడ్, సుదగోని రవీందర్ గౌడ్, గొడిశెల శంకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, దూలం రవీందర్ గౌడ్, రాజయ్య గౌడ్, సౌర్ల వెంకాగౌడ్, రాజ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్ గౌడ్, సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సహనంతో వైద్య సేవలు అందించాలి

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ లోని ఏరియా ఆసుపత్రిని మంత్రి సందర్శించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను కలియతిరిగి పరిశీలించారు. ఎన్ సి డి స్క్రీనింగ్, బ్లడ్ స్టోరేజీ, ఐ సి టి సి ల్యాబ్, మెడికల్ ఓపి, డెంటల్, ఇంజక్షన్ రూమ్, ఎక్స్ రే, ఆర్థోపెడిక్ ఓ పి, టెక్నికల్ ల్యాబ్స్, డయాలసిస్, జనరల్ పేసెంట్స్ వార్డులు, తదితర వార్డులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డయాలసిస్ వార్డు, జనరల్ వార్డులోని పేషంట్లతో మంత్రి మాట్లాడారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటలక్ష్మికి ఆయా రోగులకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, శాసన సభ్యులు డా.సంజీవరెడ్డి, మాజి ఎంపీ సురేష్ శెట్కర్, ఇతర ప్రజా ప్రతినిదులు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి, తదితరులు ఉన్నారు.





## 'ప్రజాపాలన'తో ప్రజలకు మేలు

**యువజన కాంగ్రెస్ నాయకులు**

**భీమదేవరపల్లి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ప్రజా సంక్షేమ నిమిత్తమై ప్రజా పాలన కార్యక్రమం కింద దరఖాస్తులను స్వీకరించటం జరిగింది అని యువజన కాంగ్రెస్ నాయకులు పొగుల శ్రీకాంత్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఈ ప్రజా పాలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని, పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రజా పాలన దరఖాస్తు పై ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సమావేశంలో చిట్కురి అనిల్, జక్కుల అనిల్ ఉన్నారు.



## బీహార్ కూలీలతో వరి నాట్లు


**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలో యాసంగి వరి నాట్లు జోరందుకున్నాయి. స్థానికంగా కూలీల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు బీహార్ కూలీలు రావడంతో ఇబ్బందులు తొలగాయి. కూలీల కొరతతో రైతులు బీహారీ కూలీలతో నాట్లు వేయిస్తున్నారు. మంగళవారం కొత్తపల్లి గ్రామంలో బీహార్ రాష్ట్రానికి చెందిన పలువురు కూలీలు వరినాట్లు వేయడంలో నిమగ్నమయ్యారు. ఎకరా వరినాట్లకు రూ.4 వేల నుంచి రూ.4,500 వరకు తీసుకుంటున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily
8
బుధవారం,
03.01.2024
హైదరాబాద్









# వెంకీ కెరియర్లో ప్రత్యేకం 'సైంధవ్'

వెంకటేశ్ తన కెరియర్ ను మొదలుపెట్టిన దగ్గర నుంచి విభిన్నమైన కథలను ఎంచుకుంటూ .. వైవిధ్యభరితమైన పాత్రలను ఎంచుకుంటూ వస్తున్నారు. సుదీర్ఘమైన ఈ ప్రయాణంలో ఆయన ఇంతవరకూ 74 సినిమాలను చేశారు. 75వ సినిమాగా చేసిన 'సైంధవ్' ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13వ తేదీన విడుదల కానుంది. శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన ఈ సినిమా, యాక్షన్ - ఎమోషన్ ప్రధానంగా నడవనుంది. ఈ మధ్య కాలంలో ఈ తరహా కథల్లో వెంకటేశ్ కనిపించలేదు. అందువలన ఆయన లుక్ దగ్గర నుంచి అందరిలో ఈ సినిమా ఆసక్తిని పెంచుతోంది. ఇంతవరకూ వదిలిన అప్ డేట్స్ చూస్తే, ఈ సినిమా తప్పకుండా వెంకటేశ్ కెరియర్లో ప్రత్యేక స్థానంలో నిలిచిపోతుందనే అభిప్రాయాన్ని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన వర్కింగ్ స్టిల్స్ ఇప్పుడు నెట్టింట్లో సందడి చేస్తున్నాయి. షూటింగు స్పాట్ లో వెంకీ .. శైలేశ్ ఏవో కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకోవడం, వెంకటేశ్ కి సీరియస్ గా ఏదో సీన్ గురించి శైలేశ్ వివరిస్తుండటం .. ఇద్దరూ లొకేషన్లో సరదాగా మాట్లాడుకోవడం .. అలా లొకేషన్ లో వాక్ చేయడం ఈ స్టిల్స్ లో కనిపిస్తోంది. సంఖ్యా పరంగా వెంకటేశ్ కి ఇది 75వ సినిమా కావడం వలన మరింత ప్రాముఖ్యతను .. ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కారణంగానే ఈ సినిమాను అత్యధిక థియేటర్స్ లో విడుదల చేస్తున్నారు.

# 4 రోజుల్లో 'డెవిల్' రాబట్టిన వసూళ్లు ఇవే!



కల్యాణ్ రామ్ నుంచి డిసెంబర్ 29వ తేదీన 'డెవిల్' సినిమా వచ్చింది. అభిషేక్ నామా బ్యానర్ నుంచి వచ్చిన ఈ సినిమా, 1945 నేపథ్యంలో తెరకెక్కింది. పోస్టర్స్ నుంచే ఈ సినిమా అందరిలో కుతూహలాన్ని పెంచగలిగింది. సంయుక్త మీనన్ కథానాయికగా నటించిన ఈ సినిమా, పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. భారీ ఓపెనింగ్స్ తో ఈ సినిమా తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. నిన్నటితో ఈ సినిమా విడుదలై 4 రోజులు అవుతోంది. ఈ 4 రోజుల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 22.59 కోట్ల గ్రాస్ ను రాబట్టగలిగింది. ఈ విషయాన్ని ఈ సినిమా టీమ్ అధికారికంగా తెలియజేస్తూ, అందుకు సంబంధించిన పోస్టర్ ను రిలీజ్ చేశారు. నిన్న కూడా సెలవు రోజు కావడం వసూళ్ల పరంగా ఈ సినిమాకి కలిసొచ్చిందని చెప్పచ్చు. ఫ్లాష్ బ్యాక్ లో భాగంగా 1945 కాలాన్ని కొంతసేపు చూపించడం సాధ్యమే అనుకోవచ్చు. కానీ ఈ కథ అంతా కూడా ఆ కాలంలోనే నడుస్తుంది. దీనిని బట్టి కంటెంట్ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలనేది అర్థం చేసుకోవచ్చు. కల్యాణ్ రామ్ కెరియర్ లో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రాలలో ఒకటిగా ఈ సినిమాను గురించి కూడా చెప్పకోవచ్చు.



# బులుగు బ్యూటీలో కృతి నాటీగా!

ముంబై బ్యూటీ కృతిశెట్టి కొత్త ఏడాదిలో మళ్లీ పుంజుకునేలా కనిపిస్తోంది. అమ్మడి సినిమా లైనప్ బాగానే కనిపిస్తుంది. కోలీవుడ్ లో మూడు సినిమాలు..టాలీవుడ్ లో సినిమా ఛాన్స్ చేతిలో ఉంది. వీటితో పాటు మాలీవుడ్ లోనూ ఎంట్రీ ఇస్తుంది. మొత్తంగా నాలుగైదు ఛాన్సులైతే రెడీగా ఉన్నాయి. అవి ఆన్ సెట్స్ లోనే ఉన్నాయి. గత ఏడాది కేవలం 'కస్టడీ'తోనే ప్రేనక్షకుల ముందుకొచ్చింది. అది ప్లాప్ అయింది. ఆ సినిమా ఒక్కటే ఉండటంతో కృతి పేరు పెద్దగా వినిపించలేదు. కానీ తాజాగా అమ్మడి లైనప్ తో నెమ్మదిగా మీడియా అటెన్షన్ డ్రా చేస్తున్నట్లే కనిపిస్తోంది. కొత్త అవకాశాలతో కొత్త ఏడాదిలో కొంగొత్తగా పలకరిస్తాను అంటోంది. ఇక బ్యూటీలో నాటీ యాంగిల్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టాలో అమ్మడు ఎప్పటికప్పడు కొత్త ఫోటోలతో కుర్రాళ్ల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటుంది. ఛాన్సులు చేతిలో ఉన్నా ! లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం ఉంటానంటూ గ్యాప్ ని బ్యాలెన్స్ చేస్తుంటుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. బులుగు అందంలో బ్యూటీ బంతాట ఆడేస్తోంది. ఇదిగో ఇక్కడిలా టోటల్ బ్లూ డ్రెస్...బ్లూ లైట్.. బ్లూ బ్లాక్ డ్రాప్ లో అంతా బులుగు మయం చేసేసింది. చిక్ స్లివ్ లెస్ షిమ్మరీ క్రాప్ టాప్ దుస్తులపై మ్యాచింగ్ ఫార్మల్ ప్యాంటు మరియు హీల్స్ ధరించింది. అమ్మడి పోని టెయిల్ హెయిర్ స్టైల్ మరింత స్టైలింగ్ గా తీర్చిదిద్దింది. రింగులు లాంటి చెవి పోగులు మరింత బ్యూటీని తీసుకొచ్చాయి. ఇక కృతి కిల్లర్ లుక్ అన్నింటికంటే హైలైట్. క్లోజప్ షాట్ లో అమ్మడి కను గుడ్లు సైతం బులురు రంగుని పక్కాగా మ్యాచ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. కృతి అభిమానులు తనివి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు.

# వరుణ్ సందేశ్ కొత్త చిత్రం ప్రారంభం



మహర్షి కూండ్ల సమర్పణలో వరుణ్ సందేశ్ హీరోగా ఎమ్ 3 మీడియా (M3 Media) మరియు మహా మూవీస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం ఈరోజు హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభం అయింది. ఈ సినిమా ద్వారా శ్రీ అద్యాన్త్ హర్ష డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పూజా కార్యక్రమం అనంతరం ముహూర్తపు షాట్ కి హీరో వరుణ్ సందేశ్ క్లాప్ కొట్టగా, సినిమాటోగ్రాఫర్ అజయ్ కుమార్ మొదటి షాట్ చిత్రీకరించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో చిత్ర హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ ''సరి కొత్త కథాంశంతో తీస్తున్న సినిమా ఇది. కథ, కథనాలు చాలా కొత్తగా గా ఉంటాయి. ఇప్పటివరకు నేను నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది'' అని ప్రేక్షకులకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. దర్శకుడు అద్యాన్త్ హర్ష మాట్లాడుతూ "ఇదొక విభిన్నమైన కథాంశంతో వస్తున్న థ్రిల్లర్ చిత్రం, హీరో లుక్ మరియు అతని క్యారెక్టరైజేషన్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి" అని తెలిపారు. చిత్ర నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ "డిఫరెంట్ మేకింగ్ అండ్ టేకింగ్ తో ఈ సినిమా ని నిర్మించబోతున్నాం. లొకేషన్స్ కూడా చాలా కొత్తగా ఉంటాయి. కథ, కథనం తో పాటు విసుల్స్ కూడా ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతినించే చిత్రంగా దీన్ని నిర్మించబోతున్నాం'' అని చెప్పారు.

# అంబాజీపేట మ్యారేజి బ్యాండు నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్



సుహాస్ హీరోగా నటిస్తున్న సినిమా "అంబాజీపేట మ్యారేజి బ్యాండు". ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 2న థియేటర్స్ ద్వారా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇవాళ యంగ్ హీరో తేజ సజ్జ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" నుంచి 'మా ఊరు..' లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు. పాట తనకు ఎంతో నచ్చిందన్న తేజ సజ్జ మూవీ టీమ్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు 'మా ఊరు....' సాంగ్ కు రెహ్మాన్ లిరిక్స్ అందించగా...శేఖర్ చంద్ర మ్యూజిక్ అందించారు. కాళభైరవ పాడారు. 'రారో మా ఊరు సిత్రాన్ని సూద్దాం...ఇటు రారో ఈ బతుకు పాటను ఇందాం. ఈ సన్నాయి నొక్కుల్లోనా ఊరించే సంగతులెన్నో ఉన్నాయ్..'అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగిందీ పాట. కామెడీ డ్రామా కథతో తెరకెక్కిన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.